


# బుద్ధవనం సందర్శించిన అడిషనల్ కలెక్టర్

16వ పేజీలో..

నాగార్జునసాగర్: ప్రభాతవార్త ఆగస్టు 24

నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని ఆదివారము నాడు నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్ కుటుంబ సమేతంగా సందర్శించారు.


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 25, ఆగష్టు 2025 | 16 పేజీలు






# అమృత్.. ఆలస్యం

## ముంచుకొస్తున్న అగ్రిమెంట్ గడువు

- ముందుకు కదలని పనులు
- పనులు ఒకరివి.. పర్యవేక్షణ మరొకరిది
- శాఖల మధ్య లోపిస్తున్న సమన్వయం
- అధికారుల నోటీసులను లెక్కచేయని గుత్తేదారులు
- వచ్చేఏడాది మార్చిలోపు పూర్తి చేయాల్సిందే
- అనేక మున్సిపాలిటీలో అసంపూర్తిగానే నిర్మాణాలు
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం
- నత్తనడకన సాగుతున్న అమృత్ పథకం
- పనులు పూర్తికాని ట్యాంక్ నిర్మాణాలు

భువనగిరి, ప్రభాతవార్త: ప్రజలకు మంచినీటి ఎద్దడి తలెత్తుండా కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం కిందట్యాంకులు, పైపులైన్ల నిర్మాణాలు చేపట్టింది. ఇందులో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధితో పాటు ఖమ్మం జిల్లా పరిధిలో గల మున్సిపాలిటీల్లోశాశ్వతంగా మంచినీటి సమస్యను తీర్చాలనే బృహత్కర లక్ష్యంతో అమృత్ 2.0 పథకం కింద సుమారుగా 1758 .36 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది.



2 లో..

ఇందుకు సంబంధించిన పనుల్లో భాగంగా గత సంవత్సరం మార్చి 15న రూ.1163 .03కోట్ల పనులకు గుత్తాయిదారు అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు .ఇట్టి పనులను అగ్రిమెంట్ చేసుకున్న నాటి నుంచి 24 నెలల లోపు పూర్తి చేయాల్సింది . పనులు పూర్తి చేయడానికి మరో ఆరు వ ూ సా ల గడువు మాత్రమే ఉండడంతో అధికార యంత్రాంగం సైతం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు . ఏడాది గడిచిపోతున్న కేవలం 37 శాతం పనులు మాత్రమే పూర్తయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# జ్వరాల బారిన.. జనం



- ఆసుపత్రులకు క్యూ కడుతున్న వైనం
- వైరల్ ఫీవర్‌తో అవస్థలు పడుతున్న జనం
- డెంగీ కేసులు సైతం నమోదు
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు
- పరిసరాల పరిశుభ్రత పై ఫోకస్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. బతికుంటే బలుసాగా తినవచ్చని అంటుంటారు. సంపూర్ణ ఆరోగ్యానికి మించినది మరొకటి ఉండదు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని, రోజువారి పనులు చేసుకోవాలని అనుకుంటారు. అనారోగ్యానికి గురికాగానే ఆందోళన చెందుతారు. వచ్చిన జబ్బు ఎప్పుడు తగ్గుతుందా అని అనుకుంటారు. ఈ విధంగా అనుకోవటం మానవ నైజం. జబ్బులకు గురి కావడం, బాధపడటం, వైద్యులను సంప్రదించటం చికిత్సలు చేయించుకోవడం తిరిగి మామూలు స్థితికి రావడం మానవుల జీవితంలో సహజ. ఈ నేపథ్యంలోనే జిల్లాలో ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు, విస్తారమైన వర్షాలకు వాతావరణం లో ఒక్కసారిగా మార్పు వచ్చింది. కొత్త నీరు వచ్చి చేరింది. దోమలు విపరీతంగా విజృంభిస్తున్నాయి. ఎక్కడ చూసినా దోమల బెడద కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈసారి దోమలు కొంతమేరకు లావుగా ఉండడంతో కుట్టిన తర్వాత జ్వరాల బారిన జనం పడుతున్నారు.

2 లో..



# కొండపైన ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆలయ ఈఓ ఎస్ వెంకట్రావు

యాదగిరిగుట్ట ఆగస్టు 24 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట కొండపైన ప్రసాదముల తయారీ, ప్యాకింగ్ విభాగం, అమ్మకంవిభాగాలలో పరిశుభ్రత దృష్ట్యా ఆకస్మిక తనిఖీలునిర్వహించిన ఆలయ ఈఓ ఎస్ వెంకట్రావు ఐ ఏ ఎస్, భక్తులకు ఏలాంటి లోటుపాట్లు లేకుండా సౌకర్యాలు సంబంధిత



2 లో..

## జ్వరాల బారిన జనం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ క్రమంలో వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రుల బాట పడుతున్నారు. ఆసుపత్రులన్నీ జ్వరాల బారిన పడ్డ జనంతో కిటకిటలాడుతున్నాయి. వైరల్ ఫీవర్ లతోపాటు డెంగీ కేసులు కూడా జిల్లాలో నమోదయ్యాయి. దీంతో అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సూచనల మేరకు వైద్య సిబ్బంది గ్రామాలలో దోమల బెడద నివారణకు ప్రత్యేక చర్యలను చేపట్టారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెడికల్ క్యాంపులు నిర్వహించి పరీక్షలు చేపట్టి మందులను ఉచితంగా అందజేస్తున్నారు. ఎక్కడ కూడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచిస్తున్నారు. నీరు నిల్వ ఉన్నచోట దోమలు పుడుతున్నందున దోమ కాటుకు ప్రజలు గురవుతున్న నేపద్యంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని వీధులను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు. అయినప్పటికీ వైరల్ ఫీవర్స్ వస్తూనే ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 486 గ్రామాలు, ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు ఏరియా ఆసుపత్రులు ఉన్నాయి. ఆయా ఆస్పత్రులకు వైరల్ ఫీవర్స్ తో జనాలు క్యూ కడుతున్నారు. అవుట్ పేషంట్ సంఖ్య పెరుగుతుంది. ఈ ఆగస్టు మాసంలో ఇప్పటివరకు జిల్లాలో 15 డెంగి కేసులు నమోదైనట్లు వైద్య శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు ప్రైవేటు ఆసుపత్రులకు అవసరమనుకుంటే హైదరాబాదు, ఖమ్మం వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ఖర్చుకు వెనకాడకుండా ఆరోగ్యమే ముఖ్యమని ప్రజలు మంచి వైద్యం నిమిత్తం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. జ్వరాల బారిన పడిన వారు నీరస పడిపోతున్నారు. సీజనల్ వ్యాధులు కావడంతో వైద్యులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. జిల్లాలోని హాస్టల్స్ లో కూడా వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపులు నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేపట్టి మందులను అందజేస్తున్నారు. డెంగీ నిర్ధారణ పరీక్షలను కూడా చేపట్టారు. గురుకులాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, సంక్షేమ సంక్షేమ వసతిగృహాలు, మోడల్ పాఠశాలల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య శాఖ అధికారులు తగిన సూచనలు సలహాలు ఇస్తూ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైరల్ ఫీవర్స్ వ్యాపించకుండా తగిన మందులను అందజేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డెంగ్యూ ధారణకు కిట్లు అందుబాటులో ఉంచారు. రోగులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది పర్యటిస్తూ గృహాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. డెంగ్యూ కేసులు నమోదు అవుతే పరిసరాల్లోని 50 గృహాల కుటుంబ సభ్యులకు పరీక్షలను నిర్వహిస్తున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

జిల్లా స్థాయిలో విద్యాసంస్థల సందర్శనకు, పరిశీలన, తనిఖీల నిమిత్తం ప్రత్యేక అధికారులను కలెక్టర్ నియమించారు. గురుకుల, కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు ప్రత్యేక అధికారులను మండల స్థాయిలో నియమించి నిరంతరము తనిఖీలు చేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో అధికారులు విద్యాసంస్థలను సందర్శిస్తూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసు కుంటున్నారు. జ్వరం లక్షణాలు కనిపించగానే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచిస్తున్నారు. ఆయా విద్యా సంస్థల ప్రధాన ఆచార్యులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు అందుబాటులో ఉంటూ విద్యార్థుల బాగోగులను చూసుకుంటున్నారు. స్థానికంగా జ్వరం తగ్గకపోతే వెంటనే సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి మెరుగైన చికిత్స నిమిత్తం తరలిస్తున్నారు. మరో రెండు నెలల పాటు వర్షాకాలం ఉన్న నేపథ్యంలో ఇప్పటినుంచే మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## అమృత్.. ఆలస్యం..

**(మొదటి పేజీ తరువాయి..)**

చేసుకున్న అగ్రిమెంట్ ఒప్పందం ప్రకారం పనులు ముందుకు సాగకపోతుండడంతో పనులను పర్యవేక్షించే అధికారులు ఇప్పటికి రెండు పర్యాయాలు నోటీసులు ఇచ్చిన గుత్తేదారుల నుంచి ఆశించిన ప్రగతి కనిపించడం లేదు . యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆరు మున్సిపాలిటీల్లోఆయా పనులకు రూ.122..94కోట్ల నిధులు మంజూరు చేసింది. కానీ ఆయా మున్సిపాలిటీల్లో పనులు ప్రారంభించినా ఎక్కడా పూర్తయిన దాఖలాలు లేవు.మరో 6 నెలల్లోగా పనులుపూర్తిచేయాల్సి ఉన్నా ఇంకా ఆలస్యమయ్యేలాఉన్నాయి. దీంతో అమృత్ పథకం లక్ష్యం ఇప్పట్లోనెరవేరేలా లేదు.

**భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో...**

భువనగిరి జిల్లా ప్రధాన కేంద్రంగా ఉండి, హైదరాబాద్‌కు ఆమడ దూరంలో ఉండటంతో వచ్చే 10-15 ఏళ్లలో పట్టణ జనాభా విస్తృతంగా పెరిగే అవకాశం ఉంది.ప్రస్తుతం భువనగిరి పట్టణ జనాభా 75,779 కాగా,2038 నాటికి ఇది 1,01,989 చేరుకుంటుందని అంచనా.ప్రతి ఒక్కరికీ రోజుకు 135 లీటర్ల నీరు అందేలా ప్రణాళిక రూపొందించారు.

**మొత్తం ప్రాజెక్టు వ్యయం:**

రూ. 21.80 కోట్లు...కేంద్రం రూ. 10.125 కోట్లు,రాష్ట్రం రూ. 5.085 కోట్లు,15వ ఆర్థిక సంఘం రూ. 5.04 కోట్ల చొప్పున నిధులు మంజూరు అయ్యాయి. ఇదిలా ఉంటే భువనగిరి పట్టణ కేంద్రానికి రోజుకు 10 ఎం ఎల్ డి ల నీటి సరఫరా జరగాల్సింది. ప్రస్తుతం కేవలం 5 .7 ఎంఎల్ డి వాటర్ సరఫరా మాత్రమే జరుగుతుంది. అదికూడా(హైదరాబాద్ వాటర్ బోర్డు నుండి).మిగిలిన నీటిని స్థానిక బోర్లు, గోదావరి జలాల ద్వారా తాత్కాలికంగా భర్తీ చేస్తున్నారు.ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే లక్ష్యంతో అమృత్.2.0 పథకం కింద నిధులు మంజూరు చేసింది . ఈ నిధుల కింద మరో మూడు ట్యాంకుల నిర్మాణాలతో పాటు అదనంగా పైపులను నిర్మాణ పనులు చేపట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ప్రగతి నగర్ లో15 లక్షల లీటర్లు,సింగన్నగూడెంలో 10 లక్షల లీటర్లు,రాయిగిరి 3 లక్షల లీటర్లు కెపాసిటీ నీటి నిల్వ ఉండే వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ఏడాది గడిచిపోతున్న పనుల ప్రగతిలో పురోగతి కనిపించడం లేదు. సుమారుగా 29 కిలోమీటర్ల పైపులను పనులను పూర్తి చేయాల్సింది.అమృత్ 2.0-మిషన్ భగీరథ కలయిక ప్రాజెక్టు పూర్తి అయితే 2038 వరకు తాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా తొలగిపోతాయి. ఇది భువనగిరి అభివృద్ధిలో ఒక టర్నింగ్ పాయింట్ అవుతుంది. ఈ పనులకు స్థానిక ఎమ్మెల్యే గత సంవత్సరం ఆగస్టు5న శంకుస్థాపన చేశారు.

**యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో..**

ఈ మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్యను శాశ్వతంగా తీర్చేందుకు రూ.27.63 కోట్లు మంజూరయ్యాయి గణేష్ నగర్లో 12 లక్షల నీటి సామర్థం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణం తో పాటు అంగడి బజారు దగ్గర ఐదు లక్షల నీటి నిల్వ సామర్థం కలిగిన, గుండ్లపల్లిలోని నల్లాలబావి వద్ద 5 లక్షల నీటి నిల్వ ఉండే సామర్థం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణాలను చేపట్టడానికి స్థానిక ప్రజా ప్రతినిధులు శంకుస్థాపన చేశారు . ఈ మున్సిపాలిటీ పరిధిలో 88.16 కిలోమీటర్ల పొడవు పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తి చేసి 32 గృహాలకు నల్ల కనెక్షన్ ఇవ్వాల్సి ఉంది. ఈ మున్సిపాలిటీలో చేపట్టాల్సిన పనులు ఆశించిన స్థాయిలో ముందుకు కదలడం లేదు. ఇట్టి పనులకు స్థానిక ఎమ్మెల్యే గత సంవత్సరం ఆగస్టు 7న శంకుస్థాపన చేశారు.

**మోత్కూర్ మున్సిపాలిటీలో ..**

ఈ మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్యనుశాశ్వతంగాపరిష్కరించడంతోపాటు అదనంగా మరి కొంతమంది గృహాలకు నల్ల కనెక్షన్ ఇవ్వడానికి రూ.12 కోట్లుమంజూరయ్యాయి. 6 లక్షల 50 వేలు లీటర్ల సామర్థంతోజూనియర్ కాలేజీలో నిర్మించతలపెట్టిన ట్యాంకు పనులు శంకుస్థాపన చేసి ఏడాది గడిచిపోతుంది. ఇక్కడ సైతం పనులు మొక్కుబడిగానే సాగుతున్నాయి.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు లక్షల లీటర్ల సామర్థంతో చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు ఆగుతూ సాగుతున్నాయి . మరో మూడు లక్షల లీటర్లతో నిర్మించ తలపెట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులు సైతం నత్త నడకగా సాగుతున్నాయి. ఈ మున్సిపాలిటీ పరిధిలో 12.73 కిలోమీటర్ల పొడవు పైప్ లైన్ నిర్మాణం పనులు పూర్తి చేసి 985 గృహాలకు నల్ల కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. ఇట్టి పనులకు స్థానిక ఎమ్మెల్యే గత సంవత్సరం సెప్టెంబర్ 13న శంకుస్థాపన చేశారు.

**చౌటుప్పల్ మున్సిపాలిటీలో....**

ఈ మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్యను పరిష్కరించేందుకు అమృత్ 2.0 పథకం కింద సుమారుగా 14. 41 కోట్లనిధులు మంజూర య్యాయి. చౌటుప్పల్, తాళ్లసింగారం, లక్కారం గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణాలకు ప్రతి పాదించారు. చౌటుప్పల్ పట్టణకేంద్రంలో, తంగ డపల్లిలో నిర్మించే ట్యాంకులు ఒక్కొక్కటి 7 లక్షల కెపాసిటీ ఉండగా,మిగతావి 5 లక్షల కెపాసిటీ ఉన్నాయి. ఏడాది క్రితమే పనులు ప్రారం భమయ్యాయి. ఆశించిన స్థాయిలో పనుల పుర గతి కనిపించడం లేదు. 29. 60 కిలోమీటర్ల పొడవు పైప్ లైన్ పనులను పూర్తి చేసి 305 5 గృహాలకు నల్ల కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది.

**ఆలేరు మున్సిపాలిటీలో...**

ఈ మున్సిపాలిటీ పరిధిలో తాగునీటిసమస్యనుపరిష్కరించేందుకు ప్రభుత్వం రూ.12 కోట్లుమంజూరు చేసింది.అయితే ఆలేరు మున్సిపాలిటీని రెండు జోన్లుగా విభజించారు. జోన్1 రైల్వే ట్రాక్ ఉత్తర దిశలో నూతనంగా 7లక్షల లీటర్లు,జోన్2 రైల్వే దక్షిణ దిశలో నూతనంగా పది లక్షలీటర్లసామర్థంతో వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులకుశ్రీకారం చుట్టారు. వీటి నిర్మాణానికిరూ.8.39 కోట్లు కేటాయిం చారు. ఈ మున్సిపాలిటీపరిధిలో 14.17 కిలోమీటర్లపైపులైనునిర్మాణపనులు పూర్తి చేయాల్సింది కొత్తగా 846 గృహాలకునల్లకనెక్షన్ ఇవ్వాల్సి ఉంది.

**పోచంపల్లి మున్సిపాలిటీలో...**

భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం 12.55 కోట్ల నిధులను మంజూరు చేసింది ఈ మున్సిపాలిటీ పరిధిలో ఐదు లక్షల నీటి సామర్థం కలిగిన వాటర్ ట్యాంకర్ నిర్మించేందుకు స్థానిక ఎమ్మెల్యే గత సంవత్సరం ఆగస్టు 14న శంకుస్థాపన చేశారు. అయినా పనులు ఆశించిన స్థాయిలో కొనసాగడం లేదు. ఈ మున్సిపాలిటీ పరిధిలో 44..92 కిలోమీటర్ల పైపులైను అదనంగా పొడిగించడంతోపాటు 1640 గృహాలకు నల్ల కనెక్షన్లను ఇవ్వాల్సి ఉంది.

## బుద్ధవనం సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి..)**

అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్ తల్లిదండ్రులతో కలిసి బుద్ధ వనం సందర్శించగా బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగింపజేసి బుద్ధవనం కండువాల తో సత్కరించారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ డ్యామ్ ను,ఎత్తిపోతల జలపాతాన్ని సందర్శించారు. వీరితోపాటు స్థానిక రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## కొండపైన ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆలయ ఈఓ ఎస్ వెంకట్రావు

**(మొదటి పేజీ తరువాయి..)**

అధికారులకు ఆదేశాలు జారీ చేసారు,భక్తులకు స్వామి వారి ఉచిత ప్రసాద పంపిణి వితరణ కోసం ఆధునిక యాంత్రగా పరికరాలు కొరకు సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు.ఆలయ ప్రాంగణంలో దర్శనానికి వచ్చే భక్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని యాదగిరిగుట్ట దేవస్థానం ఉచిత బస్సు సౌకర్యం విషయంపై ఆలయంలో క్యూలైన్లలో నిర్వహణ విషయం పై ఉచిప్రసాద వితరణ సౌకర్యములను సంబంధించి భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు రేట్స్ తో సబ్సిడీ రెస్టారెంట్ ఉంటే చాలా సౌకర్యంగా ఉంటుందని తెలియజేసారు...

## దస్తావేజు లేకరి సంఘం నూతన అధ్యక్షుడిగా శ్రీనివాస్

నర్సంపేట,ఆగస్టు 24,ప్రభాతవార్త

నర్సంపేట దస్తావేజు లేకరి సంఘం నూతన అధ్యక్షుడిగా కాట శ్రీనివాస్ ఎన్నిక అయ్యారు.పట్టణంలో దస్తావేజు లేకరి సంఘం ఎన్నిక జరుగగా అందులో భాగంగా గౌరవ అధ్యక్షుడుగా చందావత్ తిరుపతి నాయక్,అధ్యక్షుడుగా కాట శ్రీనివాస్,ఉపాధ్యక్షుడుగా ఆరెల్లి వేణు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దండెం రాజు,కార్యదర్శిగా రుద్ర రాజేష్,కోశాధికారిగా నన్న నరేష్,కార్యవర్గ సభ్యులుగా రంపిస ప్రవీణ్,అంగోతు ఈరు,మండల శ్రీనివాస్,భూక్య శ్రీనివాస్,బొమ్మగాని సదానందములు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేసి సంఘాన్ని సన్మార్గంలో నడిపించి కాపాడుకొంటము అని అన్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేకరులు పాల్గొన్నారు.

## సబ్ జైలర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**-బహుజన రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య**

నర్సంపేట,ఆగస్టు 24, ప్రభాతవార్త

నర్సంపేట మహిళా సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న పెండ్యాల సుచరిత చావుకు కారణమైన సబ్ జైలర్ పై చట్టపరమైన చర్యలు పెండ్యాల సుచరిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం వెంటనే 50 లక్షల రూపాయల నష్టపరిహారం మరియు ఆ కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బహుజన్ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా బహుజన్ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య వ్యవస్థాపక సముక్త ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతి సబ్ జైల్లో ఖైదీల పరిరక్షణకు ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వెంటనే తగిన చర్యలు తీసుకొని ఖైదీల ఆరోగ్యాన్ని ప్రతిరోజు పరీక్షి ంచి సరైన వైద్యం అందించేందుకు గాను ప్రతి సభ్యుల్లో ప్రభుత్వ వైద్య బృందాన్ని ఏర్పాటు చేయాలని నర్సంపేట సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి చెందిన ఇలాంటి సంఘటనలు మరొక్కసారి జరగకుండా జైలు శాఖ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రతి జైల్లో ఖైదీలకు ఆరోగ్యవంతమైన భోజనము నిరంతరం వైద్య పరివేక్షణ జరగాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వ వెంటనే ప్రత్యేకమైన చర్యలు చేపట్టి రిమాండ్ ఖైదీ పెండల సుచరిత మృతికి కారకులైన సబ్ జైలు అధికారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి ఆ కుటుంబానికి నష్టపరిహారం తో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని లేనియెడల బహుజన్ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని ఒక ప్రకటనలో తెలిపారు.

# గంజాయి సేవిస్తూ విక్రయిస్తున్న ముఠా అరెస్టు

**రూ 32,250 విలువైన కేజీ 290 గ్రాముల గంజాయి ,7 సెల్ ఫోన్లు , రెండు ద్విచక్ర వాహనాలు ,ఒక ఆటో స్వాధీనం ముఖ్య నేరస్థుడు పరారీ , పోలీసుల అదుపులో ఆరుగురు, మరో బాల నేరస్థుడుని బాలల సంరక్షణ గృహానికి తరలింపు**

**నల్లగొండ ప్రతినిది ,(నకిరేకల్) ఆగస్టు. 24 , ప్రభాతవార్త:** నిషేధిత గంజాయిని సేవించడంతో పాటు విక్రయాలకు పాల్పడే ఆరుగురు నిందితులను పట్టుకున్నట్లు నకిరేకల్ సి ఐ వెంకటేష్ వెల్లడించారు .ఆదివారం నకిరేకల్ పోలీస్ స్టేషన్ లో కేసు వివరాలు వెల్లడించారు. నల్గొండ జిల్లా ను మాదకద్రవ్య రహిత జిల్లా గా మార్చాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో మిషన్ పరివర్తన్ అనే కార్యక్రమం లో బాగంగా నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి పర్యవేక్షణ లో మత్తు పదార్ధాలు వినియోగించే వారిపై ప్రత్యేఖ నిఘా ఉంచినట్లు సి ఐ వెంకటేష్ చెప్పారు. ఈనెల 23 న నకిరేకల్ పట్టణ శివారులోని తాటికల్ రోడ్ లో కుమ్మరి బావి సమీపంలో ని చెట్ల పొదల లో అక్రమంగా గంజాయి విక్రయిసు న్నారని విశ్వసనీయ సమాచారం నకిరేకల్ పోలీసులకు అందింది. దీంతో పోలీసులు గంజాయి స్థావరం పై దాడి చేసి మత్తు పదార్ధాలు సేవిస్తున్న అరుగురుని అదుపులోకి తీసుకున్నారు . వారి వద్దనుండి రూ 32,250 విలువైన కేజీ 290 గ్రాముల గంజాయి, 7 సెల్ ఫోన్లు , రెండు ద్విచక్ర వాహనాలు ,ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. వీరిని స్టేషన్ కు తరలించి విచారించగా నల్లగొండ కు చెందిన సమీర్ ( ప్రస్తుతం పరారీలో ఉన్నాడు) బోరిగం సంపత్ కుమార్ లు జల్సాలకు అలవాటుపడి అవసరాలకు సులువుగా డబ్బు సంపాదించాలనే అత్యాశ తో నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసి విక్రయిస్తూ గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొని నల్లగొండ, నకిరేకల్ , సూర్యాపేట లలో ఎక్కువ ధరకు విక్రయిస్తుంటారు . అదే క్రమంలో బోరిగం సంపత్ కుమార్ శనివారం



నకిరేకల్ కు చెందిన యన్నమల్ల సాయిరాం, ముక్కాముల అఖిల్, పల్లెబోయిన శివ, బండారి వినయ్, కుంచం నవీన్ ల తో పాటు ఒక మైనర్ కు కూడా ఒక్కొక్కరికి 50 గ్రాముల చొప్పున విక్రయించినట్లు నేరం అంగీకరించాడు . ప్రస్తుతం పరారీలో ఉన్న సమీర్ ను పట్టుకోవడాని కి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు త్వరలో అతన్ని పట్టుకుని గంజాయి ఎక్కడ నుండి తెస్తున్నాడో ఎవరెవరికి విక్రయిస్తున్నారో పూర్తి వివరాలు వెల్లడించనున్నట్లు సి ఐ తెలిపారు. ఆరుగురు పై కేసు నమోదు చేసి రిమందుకు తరలించినట్లు చెప్పారు . బాలనేరస్థున్ని బాలల సంరక్షణ గృహానికి తరలించినట్లు సి ఐ వెంకటేష్ వివరించారు. తాత్కాలిక మత్తు కోసం మాదక ద్రవ్యాలను సేవించొద్దని వాటి వల్ల బంగారం లాంటి తమ భవిష్యత్ నాశనం అవుతుందని మిషన్ పరివర్తన్ అనే కార్యక్రమం ద్వారా మాదకద్రవాలకు అలవాటు పడిన వారికీ కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో మార్పు తీసుకురావడం కోసం జిల్లా ఎస్పీ కృషి చేస్తున్నట్లు సి ఐ వెంకటేష్ తెలిపారు . ఈ కేసు లో నిందితులను పట్టుకోన్న ఎస్ఐ లు బి లచ్చిరెడ్డి, జి. క్రిష్ణా చారి , సిబ్బంది వై. వెంకటేశ్వర్లు, కె. జనార్ధన్, బి. మధుకర్, ఏం ,శ్రీనివాస్,ముజీబ్,వి. సురేష్, డి. శ్రీకాంత్,యం. నాగార్జున్ లను జిల్లా యస్పీ అభినందించినట్లు నకిరేకల్ సి.ఐ.వెంకటేష్ వెల్లడించారు

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ వైర్ తెగిపడి పాడి గేదె మృతి



***హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 24:*** విద్యుత్ వైర్ తెగిపడి పాడి గేదె మృతి చెందిన సంఘటన అనుముల మండలం మారేపల్లి గ్రామంలో శనివారం సాయం త్రం చోటుచేసుకుంది. బాధితురాలు వడ్డే గోని సునీత యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం తమ పాడి గేదె బత్తాయి తోటలో మేతమేస్తుండగా లెవెన్ కె.వి విద్యుత్ వైర్ తెగపడి గేదెక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. గేదె విలువ సుమారు 1,50,000 ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



***నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 24 :*** నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించింది. నల్గొండ వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో నల్గొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు లో హెచ్ పీ పెట్రోల్ బంక్ పక్కన ఉన్న మార్బుల్ షాపు దగ్గర గుర్తు తెలియని మృతదేహం, వయస్సు 55 నుండి 60 సంవత్సరాలు ఉంటుందన్నారు. నలుపు రంగు చొక్కా, గళ్ళ లుంగీ ధరించి ఉన్నాడనీ, టీ షర్టు సిమెంట్ మరకలు ఉన్నాయన్నారు. మృతదేహాన్ని గుర్తిస్తే ఎటువంటి సమాచారం కలిసిన నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి సెల్. 8712670141, నల్గొండ వన్ టౌన్ ఎస్ఐ విజయ్ గోపాల్ రావు సెల్ 9490417506 సంప్రదించాలని సూచించారు.

# రైతులకు యూరియా అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలం

చినపాక లక్ష్మీనారాయణ.



**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 24:** తెలంగాణ ప్రాంతాలహితంగానికి యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ విమర్శించారు. ఆదివారం హాలియా లో స్థానిక సుందరయ్య భవన్ లో సిపిఎం నాగర్జున సాగర్ నియోజకవర్గస్థాయి స్టడీ సర్కిల్ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను సమన్వయకర్తగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు ఉన్న రాష్ట్ర రైతాంగానికి ఒరిగిందేమీ లేదని ఎద్దేవ చేశారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేంద్రం ఇచ్చిందని దీనితో రైతాంగం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా ఇవ్వాల్సిన పార్టీ రాష్ట్రంలో రైతుల తరఫున పోరాడుతున్నట్టు పోజు పెట్టడం రైతాంగాన్ని మోసం చేయడమే అని అన్నారు. ఇప్పటికైనా రాజకీయాలు చేయకుండా యూరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యూరియా పైన పోరాడకుండా కల్లప్పగించి చూస్తూ రైతులను ఇబ్బందులకు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థలకు ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయని వాటి పరిష్కారానికి సమరశీల పోరాటాలే మార్గమని అన్నారు. అనేక గ్రామాల్లో మంచినీళ్లు, రోడ్లు, వీధిలైట్లు, మురికి కాలువలు సరిగా లేవని అన్నారు. రైతాంగానికి సరిపడ యూరియా సరఫరా చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 25న అగ్రికల్చర్ ఏవో ఆఫీసుల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో సిపిఎం త్రిపురారం, నిడ్మనూర్, తిరుమలగిరి సాగర్ మండల కార్యదర్శి లు దైదశ్రీను, కందుకూరి కోటేష్, జటావత్ రవి నాయక్, ఆయా మండలాల నాయకులు అకారపు నరేష్, కొప్పు వెంకన్న, కోరే రమేష్, కారంపూడి ధనమ్మ, దొంతల నాగార్జున, గోగుల ఇద్దయ్య, మల్లికంటి చంద్రశేఖర్, వేంపటి మహేష్, నల్లబెల్లి జగదీశ్, పోదిల వెంకన్న, వల్లపు వెంకన్న, దొరెపల్లి మల్లయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి..



**నిడమనూరు ప్రభాతవార్త ఆగస్టు 24** నిడమనూరు మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆదివారం నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ అన్నారు. ఆయన స్టేషన్ పరిధిలోని గణేష ఉత్సవ శాంతి కమిటీ ఏర్పాటుచేసి సమావేశంలో మాట్లాడుతూ గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన మరియు నిమజ్జనం కార్యక్రమాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన సూచనలు వివరించారు. శబ్ద కాలుష్యము కలిగించే డీజేలకు పర్మిషన్ లేదని ఎవరైనా శబ్ద కాలుష్యం కలిగించే డీజే ని పెట్టుకుంటే వారి పైన చట్టరీత్యా చట్టమైన చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి గణేష్ కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తరి రాము సేవలు అభినందనీయం

***హాలియా, ప్రభాత వార్త, ఆగస్టు 24:***

పెద్దవూర మండల విద్యాధికారి తరి రాము సేవలు అభినందనీయం అని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ అన్నారు. ఆదివారం హలియలో బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యం లో ఇటీవల ఆగస్టు 15 వేడుకల్లో ఉత్తమ మండల విద్యాధికారి గా అత్యుత్తమ సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న తరి రాముని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్ మాట్లాడుతూ తరిరాము ఉపాధ్యాయుల సమన్వయం తో ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి కృషి చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయుల కు పెండింగ్ లో ఉన్న డి ఏ లను చెల్లించి మెరుగైన పి ఆర్ సి ఇవ్వాలన్నారు. రెండు సంవత్సరాలు కు పై బడి అన్ని రకాల బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని వెంటనే చెల్లించాలని, ప్రభుత్వ పాఠశాల లను రెసిడెన్షియల్ పాఠశాలలు గా మార్చాలని, ఉపాధ్యాయుల ఉద్యోగులు సామాజిక స్పృహ తో పనిచేయాలని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పై పోరాటాలకు సంబంధించి త్వరలో కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు గణపురం నిరంజన్, నరం దాస్ దుర్గా ప్రసాద్, మన్నెం వెంకటేశ్వర్లు, తీరం దాస్ రవి, రహీం, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



## నేడే నూతన రేషన్ కార్డుల పంపిణీ

***నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 24***

మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి సోమవారంనూతన రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు మండల తాసిల్దార్ జంగాల కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నిడమనూరు మండలంలో నూతన రేషన్ కార్డ్ లబ్ధిదారులు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుని మృతి

**హాలియా ప్రభాతవార్త ఆగస్టు 24** మండలంలోని ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు యడవల్లి సురేందర్ రెడ్డి (66)చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సురేందర్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం బ్రెయిన్ ట్యూమర్ కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సురేందర్ రెడ్డి మృతి పట్ల మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతునికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించ నున్నట్లు బంధువులు తెలిపారు.

# సమస్యల సాధనకై ఉద్యమించాలి : రావెళ్ల సీతారామయ్య పిలుపు

**నడిగూడెం, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

రిటైర్డ్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీతో కలిసి ఉద్యమ కార్యాచరణ రూపొందించి ఉద్య మిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా పి. ఆర్. సి. అమలు చేయలేదని, ఇప్పటికీ ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని, విశ్రాంత ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశానికి అతిథులుగా హాజరైన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తమ సంఘం రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం



కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రిటైర్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు మాట్లాడుతూ తమ సంఘం విశ్రాంత ఉద్యోగుల సమస్యల కోసం మాత్రమే కాక సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతుందని వివరించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖకు 2025-28 నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బండారు నాగేశ్వరరావు, అధ్యక్షులుగా ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శిగా ఎల్ బాలాజీ, కోశాధికారిగా ఎండి ఇబ్రహీం, అసోసియేట్ అధ్యక్షులుగా అలుగుబల్లి అప్పారెడ్డి, ఉపాధ్యక్షులుగా తూము వెంకటేశ్వరరావు, చిలకల స్వరాజ్యం, జాయింట్ సెక్రెటరీగా వేపూరి రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా దున్న అంజయ్య, ప్రచార కార్యదర్శిగా గుండు అనంతరాములు, జిల్లా కౌన్సిలర్ లు గా రాంపల్లి వెంకటేశ్వర్లు, పందిటి విజయమ్మ, మామిడి నరసింహారావు ఎన్నికైనారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారిగా నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి కే విద్యాసాగర్ రావు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు గడ్డం నరసయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం మునగాల మండల శాఖ అధ్యక్షులు శాఖమూరి అప్పారావు, కార్యదర్శి కే సంజీవరావు పాల్గొని ప్రసంగించారు. సీనియర్ పెన్షనర్లు షేక్ హబీబుద్దీన్, ఎన్ వెంకట్రాంరెడ్డి, జి రామయ్య, షేక్ ఇబ్రహీం, ఎస్ ఎం ఎ రసూల్, వై వెంకట్ రెడ్డి, డి వీరయ్య, ఎన్ మణెమ్మ, బి వెంకటమ్మ, డి మేరమ్మ, డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల లోపం దోమల బెడదతో సీజన్ వ్యాధులు

**మునగాల ఆగస్టు 24 ప్రభాతవార్త:**



మునగాల మండలంలో పారిశుద్ధ్య పనుల లోపంతో దోమల బెడద తీవ్రంగా ఉండి సీజన్ వ్యాధులు ప్రబాలుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకెళ్తే మండలంలో ఏ ఒక్క గ్రామ పంచాయతీలో పారిశుద్ధ పనులు సక్రమంగా జరగపోవడంతో సీజన్ వ్యాధుల బారినపడి పల్లె ప్రజలు మంచం పడుతున్నారు. సర్పంచులు లేకపోవడంతో కార్యదర్శుల పాలనతో పనుల విషయంలో పట్టించుకోకపోవడంతో ప్రజలు ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి నెలకొన్నది. గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లు ఉన్నప్పటికీ పనులు నిర్వహించడంలో వెనకబాటుగా వ్యవహరించడంతో రోజురోజుకు గ్రామాల పరిస్థితి దయనీయంగా మారింది. దీంతో ఇప్పటికే మండల పరిధిలోని తాడ్వాయి కలకోవాలో డెంగ్యూ కేసులు తీవ్రంగా మారి గ్రామానికి పూర్తిస్థాయిలో వ్యాపిస్తున్నాయి. దోమల బెడదతో వ్యాధులు సోకుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టి పారిశుద్ధ పనులు చేపట్టాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## అందని వేతనాలతో అవస్థలు

**నడిగూడెం, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

మోడల్ పాఠశాలల్లో ఔట్సోర్సింగ్ కింద పనిచేస్తున్న సిబ్బందికి, అవర్లీ పద్ధతిపై పనిచేస్తున్న టీచర్లకు వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగైదు మాసాలుగా వేతనాలు చెల్లించడం లేదని దీంతో కుటుంబాలు గడవడం ఇబ్బందిగా మారిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలుసార్లు ఆందోళనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వము స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నెలకు వేతనము రూ.13,500 నుండి22,500 రూపాయలు చెల్లిస్తున్నారు. అవర్లీ పద్ధతిపై పనిచేస్తున్న వారికి నెలకు రూ. 18,200 చెల్లిస్తున్నారు. నాలుగైదు మాసాలుగా చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా తయారైందని వాపోతున్నారు. తక్కువ వేతనంతో పనిచేస్తున్న తమకు నెలవారీగా వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వము వేతనాలను మంజూరు చేయాలని కోరారు.

## లాల్య తండాలో ముమ్మరంగా ఫాగింగ్

***కామేపల్లి,ఆగష్టు 24 ప్రభాతవార్త:***

లాల్య తండాలో ఆదివారం రాత్రి ముమ్మరంగా ఫాగింగ్ నిర్వహించారు. ఎంపీడీవో జీ. రవీందర్, ఎంపీఓ పి. ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ స్పె షల్ ఆఫీసర్ బి. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి విక్రమ్ సారథ్యంలో పంచాయతీ సిబ్బంది దోమల నివారణకు గాను ఫాగింగ్ నిర్వ హించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీరు నిల్వ ఉండ కుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు డిమాండ్

**నడిగూడెం, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీల్లో చదువుకుంటున్న, చదువు పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని జిల్లా డివైఎఫ్ఐ అధ్యక్షుడు కాసాని కిషోర్ డిమాండ్ చేశారు. నాలుగైదు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు కళాశాలల యాజమాన్యాలు ఇవ్వకపోవడంతో విద్యార్థులే ఫీజు రీయింబర్స్మెంట్ పైకం చెల్లించాల్సి నపరిస్థితి నెలకొందన్నారు. ఎన్నోసార్లు ఆందోళనలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. గత ప్రభుత్వము లో కూడా కొంత బకాయిలు ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంతవరకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి బకాయి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడుతామన్నారు.

## కొండపైన ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆలయ ఈఓ



**యాదగిరిగుట్ట, ఆగస్టు 24 ,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట కొండపైన ప్రసాదముల తయారీ, ప్యాకింగ్ విభాగం, అమ్మకం విభాగాలలో పరిశుభ్రత దృష్ట్యా ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆలయ ఈఓ ఎస్ వెంకట్రావు ఐ ఏ ఎస్, భక్తులకు ఏలాంటి లోటుపాట్లు లేకుండా సౌకర్యాలు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు, భక్తులకు స్వామి వారి ఉచిత ప్రసాద పంపిణి వితరణ కోసం ఆధునిక యాంత్రగా పరికరాలు కొరకు సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ఆలయ ప్రాంగణంలో దర్శనానికి వచ్చే భక్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని యాదగిరిగుట్ట దేవస్థానం ఉచిత బస్సు సౌకర్యం విషయంపై ఆలయంలో క్యూలైన్లలో నిర్వహణ విషయం పై ఉచి తప్రసాద వితరణ సౌకర్యములను సంబంధించి భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు రేట్స్ తో సబ్సిడీ రెస్టారెంట్ ఉంటే చాలా సౌకర్యంగా ఉంటుందని తెలియజేసారు.

## విద్యుత్ ఘాతంతో రెండు ఆవులు మృతి

***ృకామేపల్లి, ఆగష్టు 24 ప్రభాత వార్త :***

మేత కోసం పంట చేల వైపు వెళ్లిన రెండు ఆవులు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. అందుకు బత్తుల ఐలయ్య, బాడిశా మల్లయ్యకు చెందిన దుక్కిటావులు మేతకు వెళ్లిన సమయంలో అప్పటికే తెగి పడిపోయి ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందాయి.




## సీతారామచంద్ర స్వామికి వెండి ఆభరణాలు బహుకరణ

**అనంతగిరి ,ఆగష్టు 24 ,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో ఎన్నారై రామినేని వెంకటేశ్వరరావు, శ్రీలక్ష్మి దంపతులు శ్రీ సీతారామచంద్ర స్వామికి, దాసాంజనేయ స్వామికి వెండి తుమలపాకుల దండను బహుకరించారు. ఈ సందర్భంగా వెండి పాదుకలు, తమలపాకుల తోరణ మాలను మేళ తాళాలు, సన్నాయి, వాయిద్యాలతో, భక్తుల భజన కీర్తనలతో. ఊరేగింపుగా వెండి ఆభరణాలను స్వామివారికి బహుకరించారు. అనంతరం స్వామివారికి నూతన పట్టు వస్త్రాలంకరణ హోమం అర్చకులు నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్ డా. ముత్తినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగరీక్ష లండన్లో స్థిరపడిన రామినేని వెంకటేశ్వరరావు ఎకరం పంటను శ్రీరామ చంద్రుడి ఆలయానికి అంజేయడంతో పాటు, పాఠశాల నిర్మాణం కొరకు 15 గుంటల భూమిని, వెండి ఆభరణాలు బహుకరించడం అభినందనీయమన్నారు. సొంత గ్రామానికి అనేక సేవలను అందజేస్తూ నేటి తరానికి ఆదర్శప్రాయుడిగా లండన్ వెంకటేశ్వరరావు నిలవడం సంతోషకరమైనదని తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వామి శిష్యులు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలతో అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ సుఖసంతోషాలతో ఉండాలని కాంక్షించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలే ప్రతిష్టించాలి

**నడిగూడెం, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

ఈనెల 27 నుంచి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నందున మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని సూచిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులు, రసాయనాలతో తయారుచేసిన ప్రతిమలను ప్రతిష్టించి పోషిస్తే నిమజ్జనం సందర్భంగా చెరువులు, జలాశయాల్లో వినాయక విగ్రహాలను విడిచిపెడితే నీరు కలుషితం అవుతుంది. అదేవిధంగా చేపలు తదితర జీవరాశులకు ఇబ్బంది కలుగుతుంది. ఈ క్రమంలోనే మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడు తున్నారు. ఈ మేరకు గ్రామాలలో ప్రజలను చైతన్య పరుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను పూజించాలని సూచిస్తున్నారు. పలుచోట్ల స్వచ్ఛంద సంస్థలు మట్టి విగ్రహాలను తయారుచేసి పంపిణీ చేస్తున్నారు.

## ప్రజా కళల పరిరక్షణకు ఉద్యమించండి

***నేలకొండపల్లి, ఆగష్టు 24 ప్రభాతవార్త:***

పాశ్చాత్య విష సంస్కృతి వలయంలో నలిగి పోతున్న ప్రజా కళల పరిరక్షణకు ప్రజా కళాకారులు మరో మారు ఉద్యమించాలని ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. వి. రామిరెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారము నేలకొండపల్లి లోని రావెళ్ళ సత్యనారాయణ భవనం నందు ప్రజానాట్య మండలి స్థానిక మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కే. వి రామిరెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో పెరిగిపోతున్న పాశ్చాత్య విష సంస్కృతి ప్రభావంతో యువత, మహిళలు, విద్యార్థులు పక్కదారి పడుతూ కుటుంబాలు చిన్నా, భిన్నమవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు సైతం పాశ్చాత్య విష సంస్కృతిని ప్రోత్సహిస్తూ సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని ప్రజలు కోల్పోయేలా తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే తత్వాన్ని మేలు కొలిపేలా ప్రజా కళలు సారథ్యం వహించాలని ఆయన అన్నారు. ప్రజా కళాకా రులు ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండగా కళారూపాలను రూ పొం దించి తద్వారా ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చె ప్పారు. సమాజంలో ప్రజా చైతన్యంలో ప్రముఖ పాత్ర పోషించిన జానపద వృత్తి కళాకారుల పట్ల నేటి పాలకులు వివక్ష చూపుతున్నారని చేశారు.

# యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ...

నారసింహుడి దర్శనానికి 2 గంటల సమయం

**యాదగిరిగుట్ట, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహ స్వామి క్షేత్రానికి రోజురోజుకు భక్తుల తాకిడి పెరిగింది. శనిఆది వారాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీ గా ఆలయానికి తరలివచ్చారు. యాదగిరిగుట్ట ఆల య చరిత్రలో నిలిచిపోయే విధంగా శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారిని రికార్డు స్థాయిలో భక్తులు దర్శించుకుంటున్నారు.రాష్ట్రంలో తెలంగాణ తిరుపతిగా పేరొందిన యాదగిరిగుట్టశ్రీ లక్ష్మీన్ర సింహనరసింహ స్వామివారిని దర్శింపటకు వచ్చే భక్తజనం ఇలవేల్పుగా వెలుగొందుతున్నాడు. ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడుతు



న్నాయి.క్యూలైన్లో వేచి ఉండాల్సి వొస్తుందని భక్తులు తెలిపారు.స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి రెండు గంటలు, ప్రత్యేక దర్శనానికి దాదాపు గంటసమయం పడుతుందని అన్నారు. భక్తులరద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల,సత్యనారాయణస్వామి వ్రతమండపం,



కొండక్రింద విష్ణుపుష్కరిణి, కారు పార్కింగ్, బస్ స్టాండ్ లో భక్తులతో కిక్కిరిసింది.కొండ పై భక్తుల రద్దీ దృష్ట్యా వారి సౌకర్యార్థము బస్టాండ్, శివాలయం వద్ద లడ్డు ప్రసాదం కౌంటర్ లు ఆలయ ఈవో ఎస్ వెంకట్రావు ఏర్పాటు చేశారు.

## సురవరం అంతిమయాత్రలో పాల్గొన్న రాజపేట సిపిఐ బృందం

**రాజాపేట ,జూలై 24, ప్రభాతవార్త:**



మాజీ ఎంపీ సురవరం సురవరం సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర ఆది వారం మగ్దుమ్ భవనం నుండి సాగగా రాజపేట సిపిఐ పార్టీ మండల సమితి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం, జిల్లా కౌన్సిల్ సభ్యులు మూలపోచయ, రైతు సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు కరుణాకర్, గట్టు గళ్ళ బాబురావు లు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎంపీలు

8 సంవత్సరాలుగా చేపడుతున్న అంజయ్య స్వామిని అభినందించిన బీర్ల, చామల

**యాదగిరిగుట్ట, జూలై 24, ప్రభాతవార్త:**

ఆధ్యాత్మిక కార్యక్రమాలను పెంపొందిస్తూ, పర్యావరణ పరిరక్షణ లో తన వంతు బాధ్యతలను నిర్వర్తిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఐవిఎఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక చైర్మన్, కైలాసపురం ఆలయ వ్యవస్థాపక అర్చక స్వాములు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సేవలు వెలకట్టలేనివని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం యాదగిరి గుట్ట లో మట్టి వినాయకుల పంపిణీ ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ఐవిఫ్ ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో తయారు చేయ బడిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసిన సందర్భంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి గ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను ప్రోత్సహించి పర్యావరణమును కాపాడాలని



కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పులిగిళ్ళ శివ నాగేందర్,లంకలపల్లి శ్రీనివాస్,చందా సాయిబాబా, బెజగం శివ కుమార్,వై. మోహన్,యూ.నర్సింహులు,వి.లక్ష్మయ్య తో పాటు నాయకులు శ్రీరామ్ మూర్తిగౌడ్,భరత్ గౌడ్,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.వంగపల్లి అంజయ్య స్వామి గత మూడు దశాబ్దాల కాలంగా చేస్తున్న కార్యక్రమాలను ఎంపీ అభినందిచారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి

**రాజాపేట, జూలై 24, ప్రభాతవార్త:**



రాజాపేట మండలంలోని పలువురి మృతుల కుటుంబాలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పరామర్శించారు. రాజాపేట మండల కేంద్రంలో సాక్షి రిపోర్టర్ బీర్రు బాలకిషన్ తల్లి అనసూయ మరణించగా పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వెంట మాజీ జడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, బాల సొసైటీ చైర్మన్, టీఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్, గుంటి కృష్ణ కృష్ణ, గోపాల్, నరేందర్, గోపి రెడ్డి, మెలుగు సోమలింగం, వెంకటేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.అనంతరం రాజాపేట మండలం,నెమిల గ్రామ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వరిమడ్ల బాలకృష్ణ తాత ఇటీవల మరణించగా నివా సానికి వెళ్ళి కుటుంబ సభ్యులను గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, భాస్కర్, కృష్ణ, గోపాల్, వెంకటేశ్వర రెడ్డి,నరేందర్, సోమలింగం, వెంకటేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి సేవలో ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్

**యాదగిరిగుట్ట ఆగస్టు 24 ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారిని ఆదివారం తెలంగాణ మోస్ట్ బాక్వార్డ్ చైర్మన్ జెరిపేటి జైపాల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. గర్భాలయంలో స్వయంభు నరసింహుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ముఖ మంటపంలో ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు సురేంద్ర చార్యులు,ఉప ప్రధానార్చకులు,లక్ష్మణాచార్యులు,ఏఈఓ గజవెల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వృద్ధుని మృతదేహం లభ్యం

**ఆలేరు ఆగస్టు 24 ప్రభాతవార్త:**



గుర్తుతెలియని వృద్ధుని మృతదేహం ఆలేరు పట్టణ కేంద్రంలోని దుర్గమ్మ గుడి వద్ద లభ్యమైందని ఎస్ హెచ్ ఓ యాలాద్రి తెలిపారు. ఈ సందర్భంగా వివరాలు తెలుపుతూ. ఆలేరు పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తూ కనిపించినాడని చుట్టుపక్కల వాళ్ళు తెలిపినారని ,ఇట్టి వృద్ధుడి వయస్సు అందాజ 50 నుంచి 60 సంవత్సరాలు ఉంటుందని ఎత్తు 5.4 అడుగులు చామన ఛాయ తెల్లని రంగు తెల్లని గడ్డం జుట్టు కలదని అన్నారు పట్టణ ప్రజలు ఎవరైనా ఇతని గుర్తించు పోలీసులకు సమాచారం అందజేయాలని తెలిపారు.

## లంబడి హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక

**తుర్కపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలో లంబడి హక్కుల పోరాట సమితి యువజన విభాగం గిరిజన విద్యార్థి సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. తుర్కపల్లి మండలాల లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షునిగా మాలోతు రమేష్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కావూరి తిరుపతి, ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, యువజన మండల అధ్యక్షుడు వాంకుడోత్ సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ నవీన్ నాయక్, ఉపాధ్యక్షులు లావూరి సుమన్, గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు బానోతు సాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ వాక్కుడోత్ మహేందర్, ప్రధాన కార్యదర్శి చిన్న నాయక్ లకు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షుడు దిరావత్ రవీనాయక్, కార్యదర్శి మోహన్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెగావత్ శేఖర్ నాయక్, దిరావత్ రమేష్, జీవీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ హరి కుమార్ నాయక్, గుగులోతు నరేష్ నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, సురేష్ నాయక్, బంజారా నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జిల్లా పరమేష్ సాయం

**రాజాపేట ఆగస్టు 24 ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన మొగులు గాని ఈశ్వరమ్మ అనే నిరుపేద గౌడ కులానికి చెందిన మహిళ మరణించగా ఆ కుటుంబానికి జెల్ల పరమేష్ యువసేన తరపున జల్ల పరమేష్ 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది ఉప్పలయ్య ,జెల్లా వెంకటయ్య ,శ్రీను, మచ్చేందర్, బిక్షపతి , రంగ బాల నర్సు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో ఆశ్రయించిన గురుకులాల టెండర్ దారులు

న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్

**రాజాపేట ఆగస్టు 24 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని గురుకులాల టెండర్దారులు న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించినట్లు తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన రాజాపేటలో విలేకరులకు వివరాలు చెబుతూ హైకోర్టును ఆశ్రయించినట్లు సంబంధిత కాగితాలను మీడియాకు అందజేశారు. పాఠశాలలు, వసతి గృహాల కోసం సరుకులు (అన్నపదార్థాలు, కూరగాయలు, పండ్లు, మటన్, చికెన్ మొదలైనవి) కొనుగోలు చేయడానికి ప్రభుత్వం జారీ చేసిన కొత్త మార్గదర్శకాల (జి.ఓ.ఎం. ఎస్.నెం.17, 08.07.2025)పై హైకోర్టులో పిటిషన్ దాఖలైందన్నారు. పిటిషనర్ వాదన ప్రకారం, టెండర్లను పోటీ బిడ్డింగ్ లేకుండా లాటరీ విధానంలో కేటాయించడం వల్ల చిన్న కాంట్రాక్టర్లకు అవకాశం లేకుండా, పెద్ద ఆర్థిక స్థోమత కలిగిన కాంట్రాక్టర్లకు మాత్రమే లాభం కలుగుతోందని తెలిపారు. అలాగే ఎండీడీలు ఎక్కువగా నిర్ణయించడం, ఏకరీతి లేకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 19, 21కు విరుద్ధమని వాదించారని వివరించారు. విచారణ అనంతరం, ప్రభుత్వానికి కౌంటర్ సమాధానం ఇవ్వడానికి హైకోర్టు సమయం ఇస్తూ కేసును ఆగస్టు 28, 2025కి వాయిదా వేసిందని తమకు తప్పకుండా న్యాయం జరుగుతుందని అవసరమైతే స్టే రానుందని నాళ్ళ శ్రీనివాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సుధాకర్‌రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు



కొండమల్లేపల్లి,24ఆగస్టు,(ప్రభాతవార్త):

సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ కొండమల్లేపల్లి మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో సురవరం చిత్రపటానికి ఆయన సిపిఐ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు త్రాగు సాగునీరు అందించడానికి రైతులతో కలిసి వందల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని నల్లమల్ల అడవుల్లో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా, మునుగోడులో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాలపై పోరాటం చేసిన ప్రజా నాయకుడు అని కొనియాడారు. సిపిఐ కార్యకర్తలందరూ ఆయన ఆశయసాధనకోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కౌన్సిల్ మెంబర్ కల్లు చరణ్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి సోంలా నాయక్, సహాయ కార్యదర్శి మల్లయ్యచారి, సోంలా నాయక్, సిపిఐ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్ బిఎఫ్ కి అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలి

మునుగోడు ఆగస్టు 24 (ప్రభాత వార్త

18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్యన వయస్సు ఉండి కుటుంబ పెద్ద మరణించినట్లు అయితే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్ బిఎఫ్) క్రింద దరఖాస్తు చేసుకోవాలని ఆదివారం మండల ఇంచార్జీ తహశీల్దార్ నేలపట్ల నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులు అయిన బాధిత కుటుంబానికి ప్రయోజనం కొరకు ప్రతి ఒక్కరికి 20 వేల రూపాయలు ఈ పథకం ద్వారా పొందవచ్చని అన్నారు. ఇందుకు 12 ఏప్రిల్ 2017 తర్వాత మరణించి ఉండాలని, సంవత్సర ఆదాయం 60 వేల రూపాయల లోపు ఉండాలన్నారు. అలాగే మరణ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంటు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలను జతపర్చాలన్నారు. ఈ అర్హతలు కలిగిన వారు మండల తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు లను అందజేయాలని కోరారు.

## యూరియా కొరతను నివారించండి..

గట్టుప్పల్,24ఆగష్టు,(ప్రభాతవార్త):



యూరియా కొరతను నివారించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం మండల కమిటీ సభ్యుడు పగిళ్ల శ్రీనివాస్ అన్నారు. తేరటిపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన సిపిఎం గ్రామశాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యూరియా కొరత సమస్యపై ప్రసంగించారు. యూరియా కొరత కారణంగా రైతులు గంటలతరబడి క్యూలైన్‌లలో నిలబడి సొమ్మసిల్లిపోతున్నారని, రైతులు యూరియాకోసం పడిగాపులుకాయాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. యూరియా కొరతను వెంటనే పరిష్కరించాలని, రైతుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సమస్యలను ప్రజలకు చేరవేయడానికి మండల వ్యవసాయ కార్యాలయంముందు ఈ నెల 25న సిపిఎం రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని ప్రతిపాదించారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు అందించాలని, రైతుల పనితీరును సులభతరం చేయాలని సిఫార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ అచ్చిని శ్రీనివాస్, సిపిఎం నాయకులు బీరప్ప, మారయ్య, భిఓం, బండారు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సురవరం పార్థివ దేహానికి పాల్వాయి నివాళి

మునుగోడు ఆగస్టు 24 (ప్రభాత వార్త



సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహంపై ఆదివారం మగ్దూం భవన్ లో పువ్వుల గుచ్ఛం ఉంచి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీడితవర్గాల అభివృద్ధి చేయడం కోసం ఆయన తుది శ్వాస విడిచే వరకు పని చేశారని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఆమెతో పాటు మారగోని అంజయ్య గౌడ్ , మేకల శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి, మల్లేష్ యాదవ్, లింగస్వామి, శ్యామ్ , రమేష్ , విజయ్ , నగేష్ తదితరులు హాజరై నివాళులు అర్పించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గౌడసంఘం నాయకులు



చండూరు,24ఆగష్టు,(ప్రభాతవార్త):

చండూరు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో నల్ల పార్వతమ్మ(77)శనివారం అనారోగ్యంతో మరణించడంతో చండూరు గౌడసంఘం అధ్యక్షుడు బోడ లవకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక గౌడసంఘం నాయకులు మృతురాలు పార్వతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంలో కమిటీ సభ్యులు గౌడసంఘం గౌరవాధ్యక్షుడు వడ్డేపల్లి గోపాల్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు బోయపల్లి రోశయ్యగౌడ్, చనగాని పెంటయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్‌గౌడ్, కోశాధికారి బొల్లేపల్లి రాజు, ఉపాధ్యక్షులు మోగుదాల పెద్ద దశరథగౌడ్, నల్ల సత్యంగౌడ్, సోషల్‌మీడియా కన్వీనర్ గురిజ మహేష్‌గౌడ్, సలహాదారులు పాలకూరి కిరణ్‌గౌడ్, నరికొండ రమేష్‌గౌడ్, మాధగోని అంజనేయులుగౌడ్, పందుల సత్యంగౌడ్, బొమ్మగాని కృష్ణయ్యగౌడ్, బోయపల్లి హనుమంత్‌గౌడ్, మోగుదాల నగేష్‌గౌడ్, గౌడ కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## 26న మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

చండూరు,24ఆగష్టు,(ప్రభాతవార్త):



చండూరు మున్సిపల్ కార్యాలయంలో ఈ నెల 26వ తేదీన ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగుల , రసాయనాలతో చేసిన విగ్రహాలను కొనవద్దని, మట్టితోచేసిన వినాయక విగ్రహాలను పెట్టాలని తెలిపారు.

## బీసీలకు 42 శాతం రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను ఇవ్వాలి

నల్లగొండ ప్రభాతవార్త ఆగష్టు 24:

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజకీయ పార్టీలు ఇచ్చేది కాదు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారుస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీల సత్తా ఏంటో చూపిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి బీసీలను మభ్య పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందనీ ఆరోపించారు. బీసీలకు



మోసం చేస్తే చూస్తూ ఊరుకోమని మా వాటా కోసం మేము ఎంతటి పోరాటానికైనా బిసి సమాజం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. బీసీ బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42!! రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 25వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష హైదరాబాద్ కేంద్రంలో చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ఉద్యోగస్తులు మేధావులు కవులు రచయితలు, మాజీ ప్రజా ప్రతినిధులు అందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ పెద్ద ఎత్తున హాజరై సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేసి బీసీల కు రావలసిన 42 శాతం రిజర్వేషన్లని సాధించుకునేంత వరకు పోరాటం కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు కొంపల్లి రామన్న గౌడ్ , గద్దల మధు , దన్నంపల్లి హరీష్ , కాడ శివ, కీసర నరేష్ , మొగిలిచర్ల నిరంజన్ పాల్గొన్నారు

## ఉచిత వైద్యశిబిరం



చండూరు రూరల్,24ఆగష్టు,(ప్రభాతవార్త):

చండూరు మున్సిపల్‌లోగల గీతా విద్యాలయం పాఠశాలలో ఆదివారం శ్రీచైతన్య హోమియోపతి వైద్యశాల ఎల్బీనగర్, సోమాజిగూడ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించడం అభినందనీయమని, ఉచిత వైద్యశిబిరం నిర్వహించినందుకు శ్రీచైతన్య హోమియోపతి వైద్యశాల డాక్టర్ రూపను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పోలోజు నరసింహచారి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు బుషిపాక శంకర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్యకు చిరుమర్తి నివాళి..

చిట్యాల రూరల్, ఆగష్టు 24, (ప్రభాతవార్త



:ఉరుమడ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు గౌడ్‌తండ్రి యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెం దారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతుడి నివాసానికి వెళ్లి యాదయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. నాగరాజుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట ఎంపీటీసీల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచి సుంకరి యాదగిరి గౌడ్, నాయకులు తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం

హాలియా, ప్రభాతవార్త, ఆగష్టు 24:

అనుముల మండలం హాలియా పట్టణములో ఆదివారం జరిగే వారసంత సందర్భంగా గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా మత్తు బారిన పడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నా యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం తన వంతు కృషి చేస్తున్న సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ ఆదివారం హాలియాలో ప్రచారం నిర్వహించారు. జాతరలో ఉత్సవాలు వారాంత సంతలలో మరియు రద్దీగా ఉన్న ప్రాంతాలలో సెలవు రోజులలో ఖాళీ సమయంలో మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం, నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతిలో మైక్ పట్టుకొని ప్లెక్సీ తో విచిత్ర వేషధారణతో ప్రచార నిర్వహిస్తున్నారు.


# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం**

**రూ.1.20 కోట్లతో డైనింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన**

*కట్టంగూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త,*

విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అయిటిపాముల గ్రామంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత ఆదర్శ పాఠశాలలో నూతన డైనింగ్ హాల్ నిర్మాణానికి నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ రూ.1 కోటి 20 లక్షలతో డైనింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యకు, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. తాను కూడా ఒకప్పుడు పదవ తరగతి వరకే చదువుకున్నారని అనంతరం ఎమ్మెల్యేగా రాజకీయాల్లోకి వచ్చాక డిగ్రీ, పీజీ పూర్తి చేశానని ఎమ్మెల్యే విద్యార్థులకు చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులు తెలుగు, ఆంగ్లం, హిందీ తదితర అన్ని భాషల్లో ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పూర్తయిన విద్యార్థిని, విద్యార్థులు ఐఐటి కోసం, ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా ఉచిత కోచింగ్, ట్రైని కోర్సులను పెట్టి మెటీరియల్ కూడా ఉచితంగానే అందిస్తూ ప్రభుత్వ జడ్పీ హై స్కూల్స్ లో సిలబస్ను అదనంగా చెప్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. దాదాపు ఒక నెలకు రూ.6 లక్షల జీతాలు ఇచ్చుకుంటూ ఉపాధ్యాయులను ప్రైవేటుగా నియమించినట్లు ఎమ్మెల్యే విద్యార్థు లకు తెలిపారు. ఎవరైనా ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ చదువుకో వాలని ఉన్నా డబ్బులు లేక, చదువు ఆపేస్తే ఎమ్మెల్యే ఫౌండేషన్ అయినటు వంటి ఉద్దీపన ద్వారా వారికి ఫీజులు కట్టి చదివిస్తామని ఈ సందర్భంగా విద్యార్థులకు ఎమ్మెల్యే వీరేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్, డిటిడిఓ ఛత్రు నాయక్, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గౌడ్ చౌగోని సాయిలు గౌడ్, మాజీ



వైస్ ఎంపీపీ మహేశ్వరం నగేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, మండల ప్రత్యేక అధికారి సతీష్ ఎంపిడిఓ పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, ఏటిడిఓ శ్రీనివాస్, డిఈ సత్యానందం, ప్రిన్సిపాల్ అంబటి శంకర్ కుమార్, వార్డెన్ లక్కుమల్ల జయమ్మ, మాజీ రెఫరెండం సర్పంచ్ గద్దపాటి దానయ్య, బెజవాడ సైదులు, ముత్యాల లింగయ్య, మిట్టపల్లి శివ, అయితగోని నరసింహా గౌడ్, ముక్కామల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, బుచ్చాల వెంకన్న, మర్రి రాజరత్నం, గోషిక అంజన్ కుమార్, బొడ్డుపల్లి సైదులు, బొజ్జ శ్రీను, పెద్ది రవి, పాపట్ల వెంకట్ రెడ్డి, మహేశ్వరం నగేష్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**పీస్ కమిటీ సమావేశంలో ఎస్సై రవీందర్**

**కట్టంగూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త,** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అయిటి పాములలో జరిగిన శాంతి సంఘం సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా కట్టంగూర్ పట్టణానికి చెందిన రాజకీయ, విద్య వేత్తలు, పట్టణ పౌరులు మీడియా ప్రతినిధుల సమావేశంలో ఎస్సై రవీందర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశానుసారం గణేష్ మండపాల్లో విద్యుత్ తీగల తో జాగ్రత్త వహించాలని, డీజేలకు పర్మిషన్ లేదని, అలా ఎవరైనా డీజేలు ఏర్పాటు చేసుకుంటే చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. హెచ్చరించారు. గణేష్ నిమజ్జనం రోజున ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కమిటీ వారిదేనా అన్నారు. గణేష్ మండపాల వద్ద రాత్రి ఎక్కువసేపు స్పీకర్ బాక్సుతో సౌండ్ పొల్యూషన్ ఏర్పాటు చేయకూడదని, ప్రతి గణేష్ మండపం వద్ద సీసీ




కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, లడ్డు, హుండీ బాధ్యత కమిటీ దేనని స్పష్టం చేశారు. గణేష్ మండపంలో అఖండ దీపం ఏర్పాటు చేసిన యెడల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు మంటలు మండపానికి అంటు కోకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ దేనని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు, గణేష్ కమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

# పెద్దమనస్సు చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

*ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 24*

మెదక్ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన పెరుక సతీష్ కుమార్ (35) రెండు కిడ్నీలూ పాడై పోయాయి, మందులకు డబ్బులు లేక, కనీసం కడుపునింపుకోవడానికి కష్టంగా ఉందని తెలుసుకొని నల్లగొండ జిల్లా నకిరేకల్ చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్న సతీష్ కి 75 కేజీల బియ్యం, మూడు నెలలకు సరిపడు 20 రకాల నిత్యావసరాలు, 2000 రూపాయలు సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్ మాట్లాడుతూ మేము 285 మంది ఒక గ్రూపుగా ఏర్పడి ప్రతి నెల 200 రూపాయలు జమ చేస్తూ వచ్చే డబ్బులతో ఇలా కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సహాయం అందిస్తుంటామని తెలిపారు, సతీష్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నాటి నరేష్, సక్రు పాల్గొన్నారు.



# ఘనంగా లింగమయ్య బోనాలు

*డిండి, ఆగస్టు 24, ప్రభాతవార్త,*

మండల కేంద్రంలోని దయానంద లింగమయ్య స్వామి బోనాలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద నైవేద్యం సమర్పించి, బోనాలతో మహిళలు అలంకారప్రాయంతో బోనమెత్తుకొని ఊరేగింపుగా లింగమయ్య స్వామికి మొక్కు సమర్పించుకున్నారు ఈ సందర్భంగా తమ పిల్ల పాపలను కుటుంబాలను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా యాదవులు హుజూర్ నగర్ కళాబృందంచే కళాకారులతో చూడముచ్చటగా చూపరులను ఆకట్టుకునే విధంగా వారి నృత్యాలను భక్తులు తిలకించారు. బొడ్రాయి దగ్గర నూతన వస్త్రాలంకరణ బోనాల సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు ఎంతో కన్నుల విందుగా నిర్వహించారు. దిండి గ్రామ పురవీధుల్లో ఎడ్లబండ్లతో, డబ్బులు, మేళతాళాల మధ్య అంగరంగ వైభవంగా బొడ్రాయి నుంచి బోనం ఎత్తుకొని దయానంద లింగమయ్య గుడి వరకు భక్తులు చేరుకొని మొక్కులు సమర్పించుకున్నారు. దయానంద లింగమయ్య బోనాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భయ్యా మల్లయ్య యాదవ్, వావిళ్ళ సలయ్య, జబ్బు శ్రీశైలం, జబ్బు కిరణ్, జబ్బు విజయ్ గొడుగు తిరుపతయ్య, గొడుగు రాజు, గొడుగు శ్రీశైలం, వావిళ్ళ అంజి, వావిళ్ల రేణయ్య, కుందేళ్ళ తిరుపతయ్య, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.






# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన సౌమ్య విద్యామందిర్ విద్యార్థులు

*చిట్యాల రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :*





నల్లగొండ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ పట్టణ కేంద్రంలో నిర్వహించిన నల్గొండ జిల్లా యోగాసన్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2025కు చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు రుద్రారపు మల్లేష్ తెలిపారు. అండర్ 810 బాలుర విభాగంలో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులు పొలిమేర అజయ్ కుమార్, రొండి సాయిజశ్వంత్ లకు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు కుంభం నర్సి రెడ్డి, ప్రధానకార్యదర్శి నంద్యాల రాజశేఖర్ రెడ్డి, సహాయకార్యదర్శి నిరసనమెట్ల నాగార్జున చేతులమీదుగా మెరిట్ ప్రశంసా పత్రాలను అందజేశారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పలువురు గ్రామస్తులు అభినందించారు.

# సురవరం సుధాకర్ రెడ్డికి గుండ్రాంపల్లి సీపీఐ నాయకుల నివాళి

*చిట్యాల రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :*



హైదరాబాద్ లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్లో సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహాన్ని ఆదివారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ సీపీఐ నాయకులు సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ గుండ్రాంపల్లికి సుధాకర్ రెడ్డికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. సురవరం మరణం తీరని లోటు అంటూ పేర్కొన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పని చేసిన సురవరం అందరికీ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులు, జిల్లా యాదయ్య, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, గ్రామశాఖ సహాయ కార్యదర్శులు కేతరాజు అంజయ్య, సీమ అంజయ్య, నాయకులు జిల్లా లక్ష్మయ్య, బొడిగె బక్కశెట్టి, బొబ్బల శంకర్ రెడ్డి, గోపగోని శేఖర్, జిల్లా లింగస్వామి, పానగుల్ల శివ, బెథరకోట సైదులు, రత్నం లింగస్వామి, నమ్ముల స్వామి, గోపగోని కిరణ్, గోపగోని వెంకటేశం తదితరులు ఉన్నారు.

# యూరియాను సకాలంలో రైతులకు అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**యూరియా కొరతపై ఈనెల 26న జిల్లా అగ్రికల్చర్ ఆఫీసు ముందు సిపిఎం ధర్నా**

**నల్గొండ టౌన్ ఆగస్టు 24, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయడంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గోరంగా విఫలమైందని సిపిఎం మండల కార్యదర్శి నలపరాజు సైదులు విమర్శించారు. ఆదివారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్ లో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండా వెంకన్న,బొల్లు రవీందర్ కుమార్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చిందని దీనివల్ల రాష్ట్రంలో రైతాంగం రోడ్లమీదకి వచ్చి క్యూ లైన్ లో నిలబడి తీవ్రమైన ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం యూరియా కోసం బారులు తీరుతున్నారని అనేకమంది అస్వస్థత గురై గాయాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం పెట్టుబడిదారులకు ఊడిగం చేసే నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగం పట్ల ఎందుకు ఇంత నిరక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తమకేమీ పట్టనట్లుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి యూరియా కోసం లైన్ కట్టేది రైతులే కాదు వాళ్ళు పనికిరాని వాళ్ళు, రోడ్లమీద తిరిగేవాళ్ళు అని నీశిగ్గు గా మాట్లాడుతూ రైతన్నలను అపాస్యం చేసాడని ఆవేదన వ్యక్తం చేసారు. మరో పక్క మన




జిల్లా కలెక్టర్ యూరియా కొరతే లేదు అని ప్రకటనలు చేయడం మానుకోవాలని హితావు పలికారు.జిల్లాలో యూరియా కొరత వున్నది అని నిరూపిస్తే ఉద్యోగానికి రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు. మీ అగ్రికల్చర్ అధికారులను అడగండి చెప్తారు యూరియా ఎంత అవసరం ఉందో లేదో రైతులకు అని, సాక్షాత్తు జిల్లా కలెక్టర్ తప్పుడు ప్రకటనలు చేయడం సరికాదు అని విమర్శించారు. ఫర్టిలైజర్స్ డీలర్స్ కూడా యూరియాను బ్లాక్ చేస్తున్నట్టుగా, యూరియా కావాలంటే ఇంకా కొన్ని మందులు ముడిపెట్టి రైతులను ఇబ్బందులు పెడుతున్నట్టు వార్తలు వస్తున్నాయని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. యూరియా సమస్య పరిష్కారానికి ఈనెల 26న సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసు ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని ఈ పోరాటంలో రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

# నియోజకవర్గంలో చెలరేగుతున్న కాంగ్రెస్ పార్టీ గుండాలు

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**

**దేవరకొండ, ఆగస్టు 24, ప్రభాతవార్త:** డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కడారి పెద్దయ్య పై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన దాడిని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రంగా ఖండించారు. దాడిలో గాయపడి దేవర కొండ పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెద్దయ్యను ఆదివారం ఆయన పరామర్శించి, దాడి జరిగిన విషయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి





వచ్చి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిని మరిచి దాడులకు పాల్పడుతున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల పై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల జోలికి వస్తే ఊరుకోమని ఆయన హెచ్చరించారు. బిఆర్ఎస్ కార్యకర్తలలో ఆభద్రత భావాన్ని పెంచేందుకు పన్నిన కుట్రలో భాగంగానే దాడులు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి కుట్రలు బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మస్థైర్యమును దెబ్బతీయ లేవని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దాడులు చేయడం దారుణం అన్నారు. వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.




# నేడు, రేపు ఎన్జీ కళాశాలలో జాతీయ సదస్సు

*నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఆగస్టు 25, 26 తేదీలలో జీవ శాస్త్రాల విభాగాల ఆధ్వర్యంలో 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు జీవశాస్త్రాల పాత్ర' అనే అంశంపైన జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, సదస్సు సంచాలకులు ఎం. అనిల్ కుమార్ తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ విశ్వ విద్యాలయాల నుండి ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం ఆచార్యులు డా. రామాచారి పాల్గొంటుండగా, సదస్సు సంచికను హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగానికి చెందిన మరో ఆచార్యులు డా. టి, పి. రాధా కృష్ణన్ విడుదల చేస్తారని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే సదస్సులో ఆయా సాంకేతిక సమావేశాలకు డా. అంతటి శ్రీనివాస్, డా. పి. రవి కుమార్, డా. రూప, డా. ఎం. తిరుమల, డా. వై.వి. ఆర్. ప్రసన్న కుమార్, డా. బి. అనిల్ కుమార్, డా. బి. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహిస్తారని అన్నారు. రిసోర్స్ పర్సన్లుగా తెలంగాణ విశ్వవిద్యాలయానికి చెందిన డా. జి. బాల కిషన్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం ఆచార్యులు డా. శ్యాం ప్రసాద్ లాల్, ఐ ఐ టి చెన్నై నుంచి డా. అయోధ్య, బ్రెయిన్ ఫూల్ ప్రొఫెసర్ గంగ రాజు, బెస్తి యూనివర్సిటీకి చెందిన ప్రొ వైస్ ఛాన్సలర్ డా. నాగజ్యోతి పాల్గొంటారని తెలిపారు. ముగింపు సమావేశంలో కూడా బెస్తి యూని వర్సిటీకి చెందిన ప్రొ వైస్ ఛాన్సలర్ డా. నాగజ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొంటా రని తెలిపారు. కావున మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరిధి లోని అన్ని పి.జి., డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు సదస్సులో పాల్గొని 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు జీవశాస్త్రాల పాత్ర'పైన తమ అవగాహనను విస్తృతం చేసుకోవాలని కోరారు. ఆసక్తిగల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు నేరుగా రిజిస్ట్రేషన్ చేయించుకొని పత్ర సమర్పణ కూడా చేయవచ్చని తెలిపారు.

# వీర శైవ లింగాయత్, జంగమల వివాహ పరిచయ వేదిక

**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 24 :** వీర శైవ లింగాయత్, జంగ మహేశ్వర ల కోసం ఏర్పాటు చేసిన వివాహ పరిచయ వేదికలను సద్విని యోగం చేసుకోవాలని బసవేశ్వర భవన నిర్మాణ కమిటీ గౌరవ సలహాదారులు ఇమ్మడి పరమేష్, అధ్యక్షులు పొగాకు నాగరాజు, ప్రధాన కార్యదర్శి కోటి ధర్మిశెట్టి




అన్నారు. వీర శైవ లింగాయత్, లింగ బలిజ సంఘం నల్లగొండ ఆధ్వర్యంలో మలక్ పేట విశ్వ లింగాయత్ మ్యారేజ్ బ్యూరో ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని సావర్కర్ నగర్ లో ఉన్న బసవ భవన్ లో ఆదివారం నిర్వహించిన వివాహ పరిచయ వేదికలో వారు మాట్లాడారు. వీరశైవ లింగాయత్, లింగ బలిజ, జంగమహేశ్వర్ లు ఇలాంటి వివాహ పరిచయ వేదికలను సద్వినియోగం చేసుకొని మ్యారేజ్ బ్యూరోల ద్వారా పరిచయాలను పెంచుకొని లింగాయత్ కులంలోని ప్రతి ఒక్కరికి వివాహాలు జరిపించే విధంగా కృషి చేయాలన్నారు. వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వివాహ పరిచయ వేదికకు హాజరైన వారిని ఎన్రోల్ చేయడంతో పాటు పలు విషయాలను చర్చించుకున్నారు. వివాహ పరిచయ వేదికకు అన్ని విధాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇమ్మడి పరమేష్, పొగాకు నాగరాజు, కోటి ధర్మిశెట్టి, కోశాధికారి కర్నె వరప్రసాద్, ఉప్పు శేఖర్, దొడ్డ శాంతి కుమార్, దొడ్డ సోములు, దొడ్డ లింగస్వామి, పత్తి వినయ్, కర్నే ఆనంద్ తోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు హాజరయ్యారు.

# నల్లగొండ పట్టణ స్వర్ణకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

*నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 24 :*



నల్లగొండ పట్టణ స్వర్ణకార సంఘం నూతన కమిటీని ఆదివారం స్థానిక వాసవి భవంలో ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా కొల్లేటి హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా తాడూరి చల్మాచారి కోశాధి కారిగా కటకం మహేష్ లు ఎన్నికయ్యారు. కాగా స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండ గిరి, ఎన్నికల ఇన్చార్జిగా కటకం రమేష్, ఎన్నికల అధికారిగా ఇనుగుర్తి గోవర్ధన చారి సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాగా నూతన కమిటీని స్వర్ణకార సంఘ నాయకులు అభి నందించి ఘనంగా సన్మానించారు.

# నేడు నీలగిరికి రానున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదరం రాజ నర్సింహా

**జిల్లా ఆస్పత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ..**
**జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రూ.1కోటి 50లక్షలతో లాప్రోస్కోపిక్ యూనిట్ ప్రారంభం**

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 24 :** రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మరియు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, సైన్స్, టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా సోమవారం జిల్లా కేంద్రానికి రానున్నట్లు మంత్రి కోమటిరెడ్డి కార్యాలయం పేర్కొంది. ఉదయం ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని బేగంపేట ఎయిర్పోర్ట్ నుంచి బయలుదేరి 10:30 గంటలకు నల్గొండలోని ఎన్జీ కళాశాల గ్రౌండ్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు చేరుకుని కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 1 కోటి 50 లక్షలతో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపిక్ సర్జరీ యూనిట్ ను మంత్రులు ప్రారంభిస్తారు.అనంతరం 11:15 మెడికల్ కళాశాలకు చేరుకొని కళాశాల విద్యార్థులతో మాట్లాడుతారు. మెడికల్ కళాశాలలో కార్యక్రమం ముగిసిన అనంతరం క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో లాప్రోస్కోపిక్ సర్జరీ యూనిట్ ప్రారంభోత్సవం, మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులతో జరిగే కార్యక్రమంలో మంత్రులతో పాటు ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రాలజీ హాస్పిటల్ చైర్మన్, పద్మ విభూషన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ జి.వి.రావు, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనున్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

*బీబీనగర్, ఆగష్టు 24 ప్రభాత వార్త*

:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శి యావ వెంకటేష్ గౌడ్ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు అమలు చేసేందుకు జ్ఞానమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలని కోరారు. ఈకార్యక్రమంలోకొండమడుగు ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగల్ల బాబు, మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, ఎంఆర్పిఎస్ బీబీనగర్ మండలం మాజీ అధ్యక్షులు మొల్లరం పాండు చిన్నగల్ల అశోక్ ,దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ బుశపాక మల్లేశ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల అంజనేయులు గౌడ్, దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షులు మంద శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు మొల్లరం బాల్ నర్సింహ్మ,మంద పెంటయ్య, బాషబోయిన రమేష్,ప్రజానాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు మోటే మహేష్, కారోబార్ నాంపల్లి భాస్కర్, బాషబోయిన శ్రీనివాస్, ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నగల్ల




లింగ స్వామి, ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షులు మంద అశోక్, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు చిన్నగల్ల శంకర్, మంద ఉప్పలయ్య, చిన్నగల్ల గణేష్, కాడిగల్ల భూపాల్, ఎంఆర్పిఎస్ నాయకులు బొడ్డు శివ బాబు,శివగల్ల రాజు, చిలుకగూడెం బాల్ రాజు,మంద కిరణ్, మంద దిలిప్ కుమార్, మొల్లరం భరత్, మంద ఆనంద్, శివగల్ల శివ, చిన్నగల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

*భువనగిరి రూరల్ ఆగష్టు 24 ప్రభాతవార్త*

:త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడి ప్రతిమ ను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు నుండి నవరాత్రులు పూజించి ఆదివారం భువనగిరి పట్టణంలోని అన్ని వీధుల గుండ ఘనంగా భజనలు, కీర్తనలు, నృత్యాలు చేస్తూ ఊరేగింపు వేడుకలు నిర్వహించారు.ముఖ్య అతిథులుగా తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వడిచెర్ల లక్ష్మి శ్రీ కృష్ణ యాదవ్, పచ్చాల హేమలత జగన్, కైరం కొండ వెంకటేశం, శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు నాయిని వెంకటేష్, నరాల జంగయ్య, నరాల శంకరయ్య లు విచ్చేసి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కర్పూరం సమర్పించి పల్లకిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక యాదాద్రి భువనగిరి ఉత్సవ కమిటీ నిర్వాహకులు అధ్యక్షులు బీరకాయల దేవేందర్,నక్క



నరసింహ, నక్క లింగస్వామి,బోయిని శంకర్ తుమ్మల సత్యనారాయణ, గుర్క కుమార్, రామకృష్ణ , బీరకాయల నాగరాజు, శివరామకృష్ణ, నాగపురి బుచ్చిబాబు, గద్దె భాస్కర్,ప్రసాద్, జస్వంత్, మహేందర్, లలిత, లత, ధనలక్ష్మి శ్రీ కవిత ,వరమ్మ, నర్సమ్మ, సుకన్య,రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం




*భువనగిరి, ఆగస్టు 24 (ప్రభాతవార్త)*

:జిల్లా కేంద్రంలోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన తాటిపల్లి రవీందర్ - సుజాత దంపతుల రీకాన్ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, వాసవి క్లబ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన మానేపల్లి జ్యువెలరీ, స్వర్ణగిరి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు జాతీయ పతాకం, వాసవి మాత జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు.అనంతరం వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ ,ఎల్.వి. కుమార్, వెంపటి శబరీనాథ్ లు వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి, 108 సార్లు వాసవి మాత మంత్ర జపం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూవాసవి క్లబ్ అనేది సేవకు ప్రతీక. ఈ క్లబ్ ద్వారా సమాజంలో అనేక సేవా కార్యక్రమాలుజరుగుతున్నాయన్నారు.తాటిపల్లి రవీందర్ సమాజంలోని వెనుకబడిన వారికి తోడుగా నిలిచిన ఆయనను గౌరవించడం వాసవి కుటుంబానికి గర్వకారణం" అని అన్నారు.రవీందర్ - సుజాత దంపతులను శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో కోటగిరి రామకృష్ణ, వీరవెల్లి సతీష్, వీరవెల్లి వీరన్న, తాళ్లపల్లి రాము, బండారి వెంకన్న, గుండా రమేష్ బాబు, నూనె కిషోర్, బికుమల్ల కృష్ణ, జి. గురుమూర్తి, పురం బద్రీనాథ్, మనోహర్, వేములవాడ దేవస్థాన డైరెక్టర్ తాటికొండ వాణి, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం వ్యవస్థల ప్రతిష్టను కాపాడాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 24 ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగ వ్యవస్థను కూని చేస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లు తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ లో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను చుట్టబండలుగా మారుస్తుందని ఎన్నికల సంఘాన్ని తొత్తుగా మార్చుకొని లక్షలాది ఓటర్లను అక్రమంగా తొలగించి దొడ్డి దారిన గెలిచి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో నరేంద్ర మోడీ రాజ్యాంగ సంస్థలలో తమ తాబేదారులను అనుయాలను ఏర్పాటు చేసుకొని ప్రపంచంలో భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతిష్టను నీరుగారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్తి పత్రాలు, చదువుకున్న సర్టిఫికెట్లు, బర్త్ సర్టిఫికెట్లు అడగడం అంటే భారత ప్రజాస్వామ్య వ్యవస్థను దశాబ్దాల వెనుకకు నెట్టి వేసే విధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక దేశంలో మతం పేరుతో అలజడులు,ఘర్షణలు సృష్టించి పబ్బం గడుపుతున్నారని, ఈ ఆటలు ఎంతో కాలం సాగవు అని హెచ్చరించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ, రాజ్యాంగ సంస్థల ప్రతిష్టను కాపాడడం కోసం ప్రజా ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాజకీయ, ప్రజా సంఘాల, దళిత సంఘాల నాయకులు,ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎండి జహంగీర్, ఎం ఏ ఇక్బాల్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, బర్రె జహంగీర్, ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి ఒ. రామకృష్ణ, మైనార్టీ నాయకులు షేక్ మీరా ఇక్బాల్ చౌదరి, షేక్ హమీద్ పాషా, బిఆర్ఎస్ నాయకులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సిఐటియు నాయకులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, దయ్యాల నరసింహ, మాజీ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, చేన్న రాజేష్ ఆవాజ్ రాష్ట్ర నాయకులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లాడియా రాజు,వనం రాజు ఆవాజ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.






## యాదాద్రి జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులుగా ఓరుగంటి గోపాల్

*భువనగిరి ఆగస్టు 24 ప్రభాత వార్త*



భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్ష ,కార్యదర్శులను జిల్లా కేంద్రంలోని కృషి ఐటిఐ ఆవరణలో ఆదివారం కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదుకొండల వెంకటేశం ఆధ్వర్యంలో వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శిగా దరిపెల్లి ప్రవీణ్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కార్యవర్గాన్ని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. జిల్లాలోని కుమ్మరుల సమస్యల పట్ల నిరంతరం పోరాడుతూ పరిష్కరించే విధంగా తమ కర్తవ్యం నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర కమిటీ సూచనల ప్రకారం కార్యచరణ చేపడతామన్నారు. కుమ్మరులను బీసి బి నుండి బీసీ ఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. కుమ్మరులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందితేనే తమ హక్కులను సాధించుకోవచ్చు అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల కుమ్మరి సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

*గుండాల, ఆగస్టు 24 (ప్రభాతవార్త)*



:గుండాల మండలంలోని వస్తాకొండూరు గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి తాత మృతిచెందారు. ఈ వార్త తెలిసిన వెంటనే పలువురు రాజకీయ ప్రముఖులు గ్రామానికి చేరుకొని, వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు అర్పించి, కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించారు.ఆమెతో పాటు మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి లు సంతాపం తెలిపారు. అంతకుముందు ఇదే మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో ఇటీవల చనిపోయిన పురుగుల కొమరమ్మ కుటుంబాన్ని పరామర్శించి ,వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి .ఖలీల్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పిట్టల హేమలత పూర్ణచందర్, శ్రీశైలం, వంగాల మల్లేష్, మద్దుల బాల్ రెడ్డి, మచ్చ చెన్నా రెడ్డి, సుధాకర్, జక్కుల బిక్షమయ్య, పురుగుల మచ్చ గిరి, వంగూరి అనిల్, ఒడపల్లి సోమన్న, పురుగుల అశోక్ ,పురుగుల లింగస్వామి ,పురుగుల కొండయ్య, కునగల్ల ఎల్లయ్య, కొండ పద్మ తదితరులుపాల్గొనికుటుంబసభ్యులనుపరామర్శించారు.మహేశ్వరం మహేందర్ రెడ్డి తాత మరణం వల్ల వస్తాకొండూరు గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకొని, తమ సంతాపాన్ని తెలియజేశారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



త్రిపురారం.ప్రభాతవార్త:
వినాయక చవితిసందర్భంగా ఈ నెల 27 నుండి నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజా భాగస్వామ్యంతో, శాంతి భద్రతలకు విఘా దం కలుగకుండా, శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ కైగూ రి నరేష్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం స్థానిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేయనున్న గణేష్ మండపాల నిర్వహణను ఉత్సాహ కమిటీ సభ్యులు ముందస్తుగా నిర్ణీత నమూనాలో అంతర్జాలంలో అనుమతులు పొందాలన్నారు. నిర్వాహకులు పోలీస్ వారి సూచనలు పాటించి విగ్రహాల ఏర్పాటు, ప్రదేశం, నిమజ్జన ప్రదేశం, సమయం తదితర పూర్తి వివరాలతో కూడిన ముందస్తు సమాచారం పోలీసులకు అందజేయాలన్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖ అనుమతితో మండపాలలో మైక్ సెట్, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని, నిర్వాహకులు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని, ఊరేగింపులు ఇతరత్రా సమయాలలో డీజే లకు ఎలాంటి అనుమతి లేదని, అన్ని శాఖల సమన్వయ సహకారంతో ఈ ఉత్సవాలనుజరుపుకోవాలని, పరమత సహనాన్ని పాటించి మతసామరస్యానికి భంగం కలిగించకుండా నిర్వాహకులు చూడాలన్నారు. రాత్రి పది గంటల వరకే మైకులు ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, పార్టీసీనియర్ నాయకులు అనుముల శ్రీనివాసరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, పామోజు వెంకటాచారి, జానయ్య, నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బైరం కృష్ణ,రె మడాల రమేష్, రసూల్ తదితరులున్నారు.

# వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

–మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య

మిర్యాలగూడ, అగస్టు 24 ప్రభాతవార్త



వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుతంగా జరుపుకోవాలని మిర్యాలగూడగ్రామీణ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు. అదివారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఈనెల 27 నుండి నిర్వహించేగణేష్ నవరాత్రి ఉత్సవాలకు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక మండలపాల ఏర్పాటుకు నిర్వహకులు తప్పని సరిగా అన్లైన్ దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలన్నారు.విద్యుత్ కనెక్షన్ సురక్షితంగా అమర్చాలని, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.డిజేలకుఎలాంటి అనుమతి లేదని, నిబంధనలను ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. వినాయక ఉత్సవ కమిటి నిర్వాహకులుపోలీస్ వారి సూచనలు పాటిస్తూ సహకరించా లన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే అధిక శబ్దం,లౌడ్స్పీకర్లు, డిజేలకు ఎలాంటి అనుమతి లేదని, ప్రతి మండపం వద్ద సిసి కెమెరాలు విధిగా ఏర్పాటు చేసుకోవాలని, మండపాల్లో ఎద్దైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100కు లేదా, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంచినీటి శుద్ధీకరణ కేంద్రం ప్రారంభం

గుండాల, ఆగస్టు 24 ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తిరిగి 24 గంటల వైద్య సేవలు అందేలా ప్రత్యేక చొరవ చూపుతామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు అన్నారు .ఆదివారం వారుగుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు.ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యమాట్లాడుతూగుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మళ్లీ 24 గంటల వైద్య సేవల కేంద్రంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పి హెచ్ సి లో అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి ప్రభుత్వ దృష్టి తీసుకోవడంజరుగుతుందన్నారు. సాగు,తాగు నీటి వనరులను రప్పించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు .భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సాగునీటి వనరులను సమకూర్చి మరో వారం రోజుల్లో ప్రతి చెరువును నింపేలా చర్యలు



తీసుకుంటామన్నారు.గుండాల మండల అభివృద్ధికి అత్యధికని ధులుకేటాయించబోతున్నామని తెలిపారు.తాము ప్రజల నుండి పొందిన ప్రేమ, విశ్వాసానికి ప్రతిఫలంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని ఎమ్మెల్యే ,ఎంపీలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్ ,స్థానిక వైద్యాధికారి డాక్టర్ హేమావతి ,ఆలేరు మార్కెట్ చైర్మన్ చైతన్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధ్యాప కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, నాయకులు ఎండి .షరీఫుద్దీన్ ,ఇమ్మడి దశరథ ,దేవనబోయిన ఐలయ్య, దార సైదులు ,చిందంప్రకాష్ ,డాక్టర్ పొడిచెట్టి వెంకన్న ,అన్నపర్తి యాదగిరి, ఉట్ల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ శేఖర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:
నియోజకవర్గానికి చెందిన ప్రజలతో ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరోసారి నిరూపించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం వనస్థలిపురంలోని ఈవ్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పోచంపల్లి మండలం, జిబ్లాక్ పల్లి గ్రామానికి చెందిన మయిలిగాని శేఖర్ ను అదివారం ఎమ్మెల్యే ప్రత్యక్షంగా వెళ్లి పరామర్శించారు.ఎమ్మెల్యే డాక్టర్లను కలసి శేఖర్ ఆరోగ్య పరిస్థితి గురించి పూర్తిగా వివరాలు తెలుసుకున్నారు.చికిత్స ఖర్చుల విషయంలో కుటుంబానికి భరోసా ఇస్తూ, ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తానని హామీ ఇచ్చారు.నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, భద్రత నాకెప్పుడూ ప్రథమ ప్రాధాన్యం. శేఖర్ త్వరగా కోలుకోవాలనికోరుకుంటున్నన్నారు.ఆయన కుటుంబానికి అవసరమైన సాయం అందేలా నా వంతు కృషి చేస్తాను" అని కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు



## మిర్యాలగూడ వార్త



# బోమ్మకల్ గ్రామం లో ఘనంగా బోనాలు

మాడుగులపల్లి, ఆగస్టు 24ప్రభాతవార్త



బోమ్మకల్ గ్రామం లో,గురువారం నాడు,గ్రామ దేవతలకు మహిళలు నైవేద్యం, బోనాలను భక్తిశ్రద్ధలతో సమర్పించుకున్నారు.కార్యక్రమంలో గ్రామపెద్దలు వడ్డే శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మొదలగు వారున్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ, అగస్టు 24 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలనిసిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్‌లు డిమాండ్ చేశారు. అదివారం గ్రామంలోపర్యటించిన వారు ప్రజా సమస్యలపై సర్వే చేసి మాట్లాడారు. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం వల్ల ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి చెట్లు పెరిగివిద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ఎర్త్‌వైర్ తాకి షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే విద్యుత్ అధికారులుచెట్లను తొలగించి ఎర్త్ సమస్యను పరిష్కరించాలన్నారు. డ్రైనేజీ కాల్వకు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారి పలువురు గాయాలపాలైనట్లుతెలిపారు. తక్షణమే గ్రామపాలనాధికారి డ్రైనేజీపై కప్పు నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు హనుమానాయక్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి కృష్ణానాయక్, రూప్లానాయక్, సాయన్న, శ్రీనునాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# 335మందికి ఉద్యోగాలు కల్పించడం గొప్ప విషయం

–మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

మిర్యాలగూడ, అగస్టు 24 ప్రభాతవార్త

దామరచర్ల మండలం వీర్లపాలెంలో యాదాద్రిథర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన 335మంది నిర్వాస్థితులకు ప్రభుత్వం ఒకే దఫాలో ఉద్యోగాలు కల్పించడం గొప్ప విషయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. ఈనెల 22నఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న లబ్దిదారులు అదివారం మిర్యాలగూడసబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌ను ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. సబ్ కలెక్టర్ ప్రత్యేక చొరవ వలనే తమకు త్వరగా ఉద్యోగాలు వచ్చినట్లు పేర్కొన్న లబ్దిదారులు, బాధిత కుటుంబాలకు వందలాది ఉద్యోగులు కల్పించిన ఘనత తెలంగాణప్రభుత్వానికే దక్కిందన్నారు.



# నేటి ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 24, ప్రభాతవార్త :

బీసీల వర్గానికి స్థానిక సంస్థల్లో 42!! రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో సోమవారం హైద రాబాదులో ని ఇందిరాపార్కు లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్య సభ ఎంపీ ఆర్ కృష్ణయ్య చేయనున్న సత్యాగ్రహ దీక్షలో బీసీ వర్గాలు పాల్గొ ని విజయవంతం చేయాలని హుజూ ర్ నగర్ నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధూళిపా ల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని బీసీ భవన్ లో సమా వేశం నిర్వహించి ఈ సందర్భం గా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామా రెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ అమలు చేయడంతో పాటు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వే షన్ల కల్పించి ఎన్నికలు నిర్వహించా లని కోరారు. బీసీలు రాజకీయ వాటా 14 శాతం ఉద్యోగాలలో 12 శాతం మాత్రమే అవకాశాలు ఉన్నాయని జనాభా లో 60 శాతం ఉన్న బీసీలకు గడిచిన 79 సంవత్స రాలుగా తీవ్ర అన్యాయం



జరుగుతుందన్నారు. బీసీ బిల్లుల అమలు కోసం ప్రజా పోరాటా లతో పాటు న్యాయపోరాటం సైతం చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమో దించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగు లో వున్నాయ ని, మూడు నెలలు గడిచి పోయిన ఆ బిల్లులను తిరస్కరించడం లేదా ఆ మోదించడం చేయలేదన్నారు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు తెలంగాణ బిల్లును సైతం ఆమోదించాలన్నారు. రాష్ట్రం లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42!! రిజ ర్వేషన్లు కల్పించా లని ఈనెల 25 న కృష్ణయ్య చేపట్టే సత్యాగ్రహ దీక్ష లో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ మహిళా ప్రధాన కార్య దర్శి రావూరి ఇందిరమ్మ, ఉపాధ్యక్షు లు చేపూరి నరసింహచారి, యరగా ని గురుస్వామి గౌడ్, కడియాల అశో క్, చీకూరి అశోక్ గౌడ్ కర్నే కృష్ణ, వట్టి కూటి శ్రీనివాస్ గౌడ్, గంజి శివ, కొట్టు శేఖర్, కొత్తూరి బ్రహ్మాచారి, శెట్టి శ్రీనివా స్, వేముల అఖిల్, నిమ్మనగొటి శివ, గొట్టే ఆంజనేయులు, మేకల సైదయ్య, పిల్లి శివ, ఆవుల వెంకటేశ్వర్ గౌడ్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, జక్కుల వెంక టేశ్వర్లు, ముత్యం నాగమణి, కంబాల సీతమ్మ, సరస్వతి, కే సీతమ్మ, కంచర్ల కుంట్ల లలిత, సురభి వాణి తదితరు లు పాల్గొన్నారు

# అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌లో అడ్మిషన్లకు 4 రోజులే గడువు

## .. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 24 ప్రభాతవార్త

నియోజకవర్గకేంద్రంలోని హుజూర్‌నగర్‌లో ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి)లో అడ్మిషన్లు పొందేందుకు 4 రోజులు గడువు మాత్రమే ఉందని అర్హులైన 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఒక పత్రికా ప్రకటనలో ఆదివారం కోరా

రు. ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో 2025..27 విద్యా సంవత్సరం రెండు సంవత్సరాల కాలపరిమితితో నూతన సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధి ంచిన కోర్సులు



అందుబాటులో ఉన్నాయని మొత్తం 40 సీట్లు మాన్యుఫ్యాకరింగ్, ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్‌లో, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో 40 సీట్లు, డిజైన్ టెక్నీషియన్ కోర్సులో 20 సీట్లు, వర్చువల్ అనాలసిస్ అండ్ డిజైనర్ కోర్సులో 24, సిఎన్‌సి మిషన్ టెక్నిషి యన్ కోర్సులో 24, మెకానికల్ ఎలక్ట్రికల్ కోర్సులో 24 సీట్లు అందుబాటులో ఉన్నాయని అర్హులైన విద్యార్థులు 10వ తరగతి మార్కుల మెమో, టిసి, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు, మొబైల్, మెయిల్ ఐడి వివరాలతో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని వివరాలకు హెచ్‌టిటిపిఎస్‌ః//ఐటిఐ.తెలంగాణ.గవర్నమెంట్.ఇన్ వెబ్‌సైట్ ను సందర్శించాలని లేదా సెల్‌ః 9441993390 లేదా 8919234137 లకు కాల్ చేసి వివ రాలు పొందాలని కోరారు. ఈ కోర్సులలో విద్యార్థులు చదువు పూర్తయిన తర్వాత ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు.

# వైభవంగా అభిషేకములు, అర్చనలు

మేళ్లచెరువు ఆగస్ట్ 24 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆ లయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో ఆదివారం పాలాభిషేకములు, అర్చనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు,



నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెటన్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ



యాజి వెంకటనారాయణ, వాసుదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలి

కారేపల్లి,ఆగస్టు 24: ప్రభాతవార్త

గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల నాగేశ్వరావు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సింగరేణిమండల కేంద్రంలో ఆదివారం ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అనంతారపు వెంకటాచారితో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైయస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ ఆసుపత్రులలో 1000 గంటలు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు జారీ చేయలేదన్నారు. వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లో గ్రామీణ వైద్యులను పారా మెడికల్ బోర్డు కింద తీసుకోని శిక్షణ ఇచ్చేందుకు ప్రతి ఒక్కరి నుండి రూ.200లను డిడి కట్టించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మంది గ్రామీణ వైద్యులు ఉన్నట్లు పేర్కొన్నారు. అనునిత్యం గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవ అందిస్తున్న గ్రామీణ వైద్యులకు రక్షణ కరువైందన్నారు.




## మాంసం దుకాణాల తనిఖీ



హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 24, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న మాంసం దుకాణాలను కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మేరిగ అశోక్ లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో గొర్రెలు మేకల, పశు పంది, చేపల మాంసం విక్ర యించు దుకాణాలు 40 ఉన్నట్లు గుర్తించారు. ఈ దుకాణాలలో నిర్వ హించిన తనిఖీ లో 16 దుకాణాలు మార్కెట్లలో మాంసం విక్రయం, 3 దుకాణాలు నివాస గృహాల మధ్య లో మాంసం విక్రయం చేస్తున్నారని అదే విధంగా 21 దుకాణాలలో రోడ్ల పైన మాంసం విక్రయిస్తున్నట్లుగా గుర్తించా మని తెలిపారు. తమ విచారణ రిపోర్టుని ఉన్నత అధికారులకు నివేదించనున్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శ్రీని వాస్, మున్సిపల్ శానిటరీ జవాన్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## బూరుగడ్డ గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ జాతర.



..హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ముత్యాలమ్మ జాతరను ఆదివారం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజాము నుండే భక్తులు ముత్యాలమ్మ దేవాలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళ భక్తులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ట్రాక్టర్ ప్రభలు, పోతురాజు , అమ్మవారి వేషధారణలో ముత్యాలమ్మ జాతరను ఘనంగా కన్నుల పండుగగా జరుపుకున్నారు.అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముఖ్ , యరగాని గురవయ్య ,యరగాని నాగరాజు ,యరగాని బిక్షం,బత్తిని వెంకన్న, యరగాని మట్టయ్య, సొమగాని నాగరాజు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా కొప్పోజు

.హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త.



మండలం గోపాలపురం గ్రామానికి చెందిన కొప్పోజు సూర్యనారాయణ ను రాష్ట్ర సిపిఐ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకున్నారు. సూర్యనారాయణ గతంలో సిపిఐ గ్రామ కార్యదర్శిగా, మండల కార్యవర్గ సభ్యులుగా, మండల రైతు సంఘం కార్యదర్శిగా, సూర్యాపేట జిల్లా సిపిఐ కౌన్సిల్ కార్యవర్గ సభ్యునిగా, రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు. సిపిఐ పార్టీలో ఇలా అనేక పదవులు చేపడుతూ, అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడిన వ్యక్తిగా గుర్తించి తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకున్నారు.

# ప్రభుత్వ దవాఖానలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

**యాదగిరిగుట్ట,ఆగస్టు 24,ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిఎస్ఆర్ ఫండ్స్ తో మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజక ప్రజలకు నేను ఎప్పటికి అండగా ఉంటానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చెప్పట్టి నటువంటి ప్రజాపాలన చుసినట్లుయితే ఇల్లు లేని ప్రతి పేదప్రజలకు డబల్ బెడ్ రూమ్ మంజూరు చేస్తామన్నారు. పేదల ఆరోగ్యం విషయమై గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఏమి చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక సంక్షేమ పథకాలు,అనేక కార్యక్రమాలు నిర్వహించి పేదల లబ్ధికోసమే పనిచేస్తున్నామన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకోసం మంచి పనులు చేయాలనే తాపత్రయంతో కాంగ్రెస్ ప్ర



జా పాలన కొనసాగుతుందని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇరవై నాలుగు గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు నెరవేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఏ ఒక్కరికి కూడా డబల్ బెడ్ రూమ్ కేటాయించ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందన్నారు. ధరణి ద్వార అన్యాయం జరిగిన రైతులకు భూభారతి పథకంతో రైతుల భూముల రైతులకు వచ్చేలా చేశామని పార్లమెంట్ సభ్యులందరం కలిసి నడ్డా తో చర్చించి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా విడుదల చేయించామన్నారు. ఇక్కడ ఉన్న బీజేపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా యూరియా సప్లయ్ కేంద్ర ప్రభుత్వం ద్వారా మేమే చేశామని బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు చెప్పుకొని తిరుగుతున్నరని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, కాంగ్రెస్ పార్టీని దూషించాలని ఉద్దేశ్యంతో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఇద్దరు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. డి.ఎం.ఎండ్.ఎచ్.ఓ. రమేష్, యాదగిరిపల్లి ప్రభుత్వ హెల్త్ సెంటర్ డాక్టర్ పావని, యాదగిరిగుట్ట మండలం పార్టీ అధ్యకుడు మంగ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు బిక్షపతి, గుండ్లపల్లి భరత్‌గౌడ్, ఎరుకల హేమెందర్ గౌడ్, సుడుగు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు పోత్నాక ప్రమోద్ కుమార్, సుడుగు జీవన్ రెడ్డి, కాటబత్తిని ఆంజనేయులు, పార్టీనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## పారుపల్లి పై పాలకుల పగ పట్టారు

**అర్హత ఉన్నా పెన్షన్ కు నోచుకోని వితంతులు**

**న్యాయం చేయాలంటూ సోషల్ మీడియా ద్వారా రుద్రోజ్ వినతి**

**రాజాపేట ,ఆగస్టు 24, ప్రభాతవార్త:**



జిల్లా రాజపేట మండలం పారుపల్లి గ్రామంలో భర్తలను కోల్పోయిన వితంతువులు పదిమందికి పైగా ఉన్నా వీరికి భర్తల నుండి సంక్రమించిన వికలాంగుల పెన్షన్ లేక ఆసరా పెన్షన్, వృద్ధాప్య పెన్షన్ మంజూరి కాలేదని న్యాయం చేయాలని రుద్రోజు శివలింగం చారి సోషల్ మీడియా ద్వారా కోరారు. దినదిన గండంగా బతుకుతున్న వీరిని చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని, ప్రజా ప్రతినిధులైన ఎమ్మెల్యే ఎంపీలు అధికారులైన కలెక్టర్, తహసిల్దార్ లు స్పందించి వీరికి కనీసం ఆసరా పెన్షన్‌నైన ఇప్పించగలరని కోరారు. చాలామంది అనాథలుగా అభాగ్యులుగా జీవనం వెళ్లదీస్తున్నారని అధికారులైన ప్రజాప్రతినిధులైన దయార్థ హృదయంతో అనాథలుగా మిగిలిపోయిన వితంతువులను ఆదుకోవాలని ప్రభుత్వం ద్వారా ఆసరా పెన్షన్ ఇప్పిస్తారని కోరుకుంటునన్నారు.

## రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేయాలి

**సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్**

**ఆలేరు ,ఆగస్టు 24 ప్రభాతవార్త:**




ఆలేరు నుండి గుండ్ల గూడెం మీదుగా పెంబర్తి గేట్ వరకు వెళ్ళే పాత జనగాం హైవే గుంతల మయమై నాలుగు గ్రామాల ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని అట్టి పాత హైవే రోడ్డు ను వెంటనే మరమ్మ త్తులు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామ శాఖా ఆధ్వర్యంలో సిపిఎం పోరు బాట కార్యక్రమంలో భాగంగా ఆలేరు నుండి గుండ్ల గూడెం మీదుగా, శివలాల్ తండా, పటేల్ గూడెం, శ్రీనివాసపురం, పెంబర్తి వరకు వెళ్ళే పాత హైవే రోడ్డును పరిశీలన చేయడమైనది, అట్టి రోడ్డు పూర్తిగా గుంతలమయమై ప్రజలు ప్రయాణిం చాలంటే తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. 4 గ్రామాల ప్రజలు అనునిత్యం ఆలేరుకు ఏ చిన్న అవసరం వచ్చిన ఇదే రోడ్డు నుండి ప్రయాణించాలి, నిత్యం వందలాది మంది హైదరాబాదుకు పనుల నిమిత్తం అప్ అండ్ డౌన్ చేస్తూ ఆ రోడ్డు పై ప్రయాణం చేయాలంటే నరకం చూస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వం తక్షణమే అట్టి రోడ్డు మరమ్మత్తులు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు నల్ల మాస తులసయ్య, పిక్క గణేష్, వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్షులు బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, విడిగొండవాలి, గ్యారభాస్కర్, కొండం సుధాకర్‌రెడ్డి, బండ శ్రీనివాసులు, కేతావత్ లాలు, నర్సయ్య, శ్రీహరి, స్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన దేవాదుల కాలువ

**కఠిన చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్**

**ఆలేరు, ఆగస్టు 24 ప్రభాతవార్త:**



అక్రమ మట్టి తవ్వకాల దందా మితిమీరిపోవడంతో ఆలేరు మండలం పటేల్ గూడెం సమీపంలో దేవాదుల కాలువకు ప్రమాదం నెలకొంది. అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపం ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వల్ల అక్రమ మట్టిదందా జోరుగా సాగుతుందని రైతులు, ప్రజలు విమర్శిస్తున్నారు. ఆలేరు మండలం పటేల్ గూడెం సమీపంలోని దేవాదుల కాలువ దగ్గర సెల్ టవర్ పక్కన ఇష్టం వచ్చినట్లుగా మట్టి తవ్వకాలు జరిగాయి. జెసిబి, డోజర్ సాయంతో భారీగా మట్టి ఇతర ప్రాంతానికి తరలి వెళ్ళింది. దీనితో పెద్ద గుంతలు ఏర్పడడంతో పాటు కాల్వకు కూడా ప్రమాదం ఏర్పడే పరిస్థితులు ఉన్నాయి. సంబంధిత ఇరిగేషన్ ఏఈఈ పూర్ణచందర్ ను వివరణ కూడా ప్రయత్నాలు చేయగా అందుబాటులో లేరు. జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతుల ప్రజలు కోరుతున్నారు.

## ఆలయం ఆవరణలో చెట్ల పెంపకం తో లాభాలు

**హైదరాబాద్ గణేష్ టెంపుల్ మహంత్ విష్ణుదాస్ వైష్ణవ్**

**రాజాపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త:**




దేవాలయం ఆవరణలో చెట్ల పెంపకం వల్ల అనేక లాభాలు ఉన్నాయని హైదరాబాద్ గణేష్ టెంపుల్ మహంత్ విష్ణు దాస్ వైష్ణవ్ అన్నారు. ఆదివారం రాజాపేట లోని అతి పురాతన మహిమాన్విత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. మెయిన్ రోడ్డు నుండి ఆలయం వరకు సిసి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఆహ్లాద వాతావరణం, ఆక్సిజన్ తోపాటు ఆలయంలో పూజల కోసం అవసరమయ్యే ఆకులు, పువ్వులు, కాయలు చెట్ల పెంపకం వల్ల లభిస్తాయని ఆలయ పరిసరాలు కూడా అందంగా కనిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం మఠం వంశపారంపర్య అర్చక స్వాములు మఠం ల సత్యనారాయణ దాస్ మహంత్, మఠంల రామేశ్వర్ దాస్ మహంత్, పులిగిల్ల నర్సింలు, బెజుగం సంతోష్ కుమార్, బుడమ నిశాంత్, మార్త జగదీశ్వర్, నంగునూరు సోమయ్య, రేపాక భాగ్యలక్ష్మి, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల రమేష్, చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనాలు జరిగాయి. ఆలయం ఆవరణలో ఆర్కే ఫామ్, తెలుపు, పసుపు, గులాబీ గన్నేరు, మోర్ పింకీ, మందార, గులాబీ, కొబ్బరి ఇతర మొక్కలను నాటినట్లు ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఆలేరు ఆగస్టు 24 ప్రభాతవార్త:** ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన ఆలేరు పిఎసిఎస్ బ్యాంకు ఉద్యోగి కాదరగల్లా మధుసూదన్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ మల్లేష్, ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి, పాండరీ, బాకీ శ్రీను, కొమ్మరాజుల అశోక్, తీరుపల్లి బాపురెడ్డి, ఎగమామిడి లక్ష్మారెడ్డి, బై రోజు శోభన్ కుమార్ ,సొక్కం రవి, అని రెడ్డి బుచ్చిరెడ్డి, శ్రీపతి బిక్షపతి, బాకీ రాములు, ఆనంద్ కుమార్, మాటూరి సత్తయ్య, మాటూరి రామచంద్రు ,పంబాల ప్రసాద్ , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శ

**గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

**మోటకొండూర్ ,ఆగస్టు 24 ,ప్రభాతవార్త:**



మోటకొండూర్ మండలంలోని దిలావర్పూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి రచ్చ విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన చొప్పరి బుచ్చయ్య ఇటీవల మృతి చెందగా ఇరుకుటుంబ సభ్యులను ఆదివారం మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మృతుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, మాజీ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, ఆలేరు పి ఎ సి ఎస్ చైర్మన్ మల్లేశ్, పల్లా జోగి రెడ్డి, గ్రామశాఖ చొప్పరి గణేష్, శేఖర్, మూడుగుల శ్రీకాంత్, సీసా బాలరాజు, చెక్క ప్రసాద్, మేకల మల్లేష్, చొప్పరి మారయ్య, చెక్క అంజయ్య, సీసా అంజయ్య, నారం సిద్ధులు, చెక్క హనుమయ్య, బాలకిషన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**రాజపేట ,ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాజపేట మండల జర్నలిస్టు బీర్రు బాలకిషన్ తల్లి అనసూయ మృతి చెందగా ఆదివారం సాయంత్రం జరిగిన అంతిమయాత్రలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. మృతదేహం వద్ద నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

*.పెన్ పహాడ్, ఆగస్టు 24 ( ప్రభాత వార్త)*

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దనియాకుల వెంకటేశ్వర్లు అన్నారు . ఆదివారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ఇటివల నూతనంగా ఏర్పడిన మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా వివిధ దినపత్రికలల్లో పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇల్లులు నిర్మించాలన్నారు. జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించుటకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు ఇచ్చి ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందేలా ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో రిజర్వేషన్ కల్పించి ఉచిత విద్యను అందించాలన్నారు. వివిధ సందర్భాలలో జర్నలిస్టులపై దాడులు దౌర్జన్యాలు రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్నాయని, జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన



వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు ఒగ్గు సోమయ్య , ఉపాధ్యక్షులు బెల్లంకొండ వీరస్వామి, కోశాధికారి నీలకంఠం జయరాం, సహాయ కార్యదర్శి మీసాల నాగయ్య, సంయుక్త కార్యదర్శి ఎస్కే సయ్యద్, గౌరవ సలహాదారులు చలిగంటి పుల్లయ్య, చట్టు వెంకటేశ్వర్లు, నల్లగంతుల సైదులు, కోడిదల రాజబాబు, కీర్తి ఎలమంచయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాలకూరి రవి, తుమ్మ కొమ్మ సంజయ్, గంగారపు హరికృష్ణ, నన్నెపంగా నవీన్, కట్టెల విజయ్ కుమార్, కత్తి ఉపేందర్, మామిడి సైదులు, నీలకంఠం సైదులు, గుమ్మిడెల్లి సాగర్ రెడ్డి, సుంకరబోయిన సతీష్, మచ్చ మహేష్, తథితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

*తుంగతుర్తి . ఆగస్టు 24. ప్రభాతవార్త:*



పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన గూడ వెంకన్న ఇటీవల తాడిచెట్టు మీద నుండి పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో ఆరోగ్య పరిస్థితి క్షీ ణించి మంచానికి పరిమితమయ్యాడు ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ కె వి నియోజకవర్గ అధ్యక్షుడు గౌడుచర్ల సత్యనారాయణ ఆదివారం వెంకన్న నివాసానికి వెళ్లి పరామర్శించారు. వెంకన్న కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు కళ్ళు గీత కార్మికుల కార్పొరేషన్ నుండి రావాల్సిన ఎక్స్గ్రేషియా అమోంటు ఐదు లక్షల రూపాయలను వచ్చేలా కృషి చేస్తామనిఅన్నారు ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెపాక రాములు ,నాయకులు గడ్డం సోమేష్, రామ్మూర్తి ,వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థి పోరుబాట

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:*

విద్యారంగ సమస్యల పరిష్కారానికై పిడిఎస్యు అధ్వర్యంలో ఆగష్టు 25నుండి 31వరకు జరిగే విద్యార్థి పోరుబాట లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ గళం విప్పాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ రోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లెనిన్ నగర్లో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న ,ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నది అన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పింది అన్నారు. వెంటనే విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ,28 డిఇఓ



పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు.అలాగే విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయి అని అన్నారు. రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికై పిడిఎస్యు అధ్వర్యంలో జరిగే విద్యార్థి పోరు బాట ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు భీమనపల్లి ప్రకాష్, ఐతరాజు నవీన్, ఉత్తరాది నితిన్, పవన్, పేర్ల మనీషా తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆర్థిక చేయుత

*వలిగొండ ఆగస్టు 24 ప్రభాతవార్త :*



మండలంలోని నాగారం గ్రామానికి చెందిన మంగ మహేష్ ఇటీవల డెంగ్యూ వ్యాధిసోకి మృతిచెందగా భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి దౌర్జన్యంతో సమకూర్చిన 10000 రూపాయల ఆర్థిక సాయం ఆదివారం మాజీ జెడ్పిటిసి మొగిలి శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బర్ల నాగార్జున, ఎండి సలీం, బొడిగె చందు, మైసొల్ల సత్యం, కాడిగళ్ల యాదయ్య, బర్ల బీరప్ప, బుంగ ప్రవీణ్, పాలేర్ల మహేష్, మైసొళ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేటలో చాయ్ మిల్లెట్స్ ప్రారంభం

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:*

నిత్యం మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను చేర్చుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. ఆదివార్ఱ్ జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ మిల్లెట్స్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. అనేక పౌష్టిక విలువలతో కూడిన చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షి ంచుకోవచ్చని అన్నారు.మారుతున్న జీవన శైలి ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో అనేక పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను అందించేందుకు బైరి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాయ్ మిల్లెట్స్ ఫ్రాంచైజ్ ను పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు బైరి శ్యామ్ మాట్లాడుతూ తాము నూతనంగా ప్రారంభించిన చాయ్ మిల్లెట్స్ నందు ఊదలు, అరికెలు, రాగి, జొన్న,కొర్రలతో తయారు చేసిన ఆరోగ్యకరమైఆహార పదార్థాలను పట్టణ ప్రజలు ఆదరించాలని కోరారు.నాణ్యతతో కూడిన చిరుధాన్యాలతో చేసిన వివిధ రకాల టిఫిన్స్,



మీల్స్ ను అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చింతమల్ల రమేష్, గోదాల రంగారెడ్డి, కరుణాకర్ రెడ్డి, రావుల రాంబాబు,గోపాల్ రెడ్డి, పంతంగి దశరథ, నాగుల వాసు, మాజీ కౌన్సిలర్లు అనంతల యాదగిరి, పద్మ, శబరి, దివ్య, చాయ్ మిల్లెట్స్ ఫౌండర్ సతీష్, డైరెక్టర్ కిరణ్, నిర్వాహకులు బైరి శ్యాంసుందర్, నాగరాజు, నరసయ్య,సంజయ్ పాలకూరి రాజు గౌడ్,పుట్ట సైదులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 24 ప్రభాతవార్త:*

మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎనుతల నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబాన్ని తాజా మాజీ సర్పంచ్ ఘనగాని మాధవి మల్లేశం గౌడ్ పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 వేల రూపాయలను ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగుల హేయతిరాజు, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఇంద్రాల సాయికుమార్, కన్నబోయిన సత్యనారాయణ, ఇంద్రాల జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై తేజం రెడ్డికి యూత్ కాంగ్రెస్ ఘన సన్మానం

*గుండాల, ఆగస్టు 24 (ప్రభాతవార్త)*

:గుండాల మండలానికి ఇటీవలే సబ్ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తేజం రెడ్డిని, స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మదూరి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్సై తేజం రెడ్డి కి పూలమాలలు వేసి, శాలువాతో ఘన సన్మానం చేశారు.యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మదూరి నరేష్ రెడ్డి మాట్లాడుతూ గుండాల మండలంలో అక్రమ ఇసుక రవాణా, గంజాయి వ్యాపారం, గ్యాంబ్లింగ్ వంటి సమస్యలు తరచూ వస్తున్నాయని, వీటిని అరికట్టడానికి తేజం రెడ్డి కఠిన చర్యలు తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.యువతలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు ప్రోత్సహించేందుకు ఆయన సాయం అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో మదూరి శివకుమార్, చింతల రమేష్, కోటేశ్, పటేల్ వెంకటేశ్, సూర్యప్రకాశ్, రజిత్, ఇతర స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు




# ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

*చౌటుప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త*

ట్రిపుల్ ఆర్ నిర్మాణంలో భూ నిర్వాసిత రైతుల సమస్యలను రానున్న అసెంబ్లీ సమావేశాల్లో సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసిత రైతులు ఆదివారం ఎమ్మెల్సీని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా భూ నిర్వాసిత రైతులు మాట్లాడుతూ గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదతరులు ఎన్నికల తర్వాత రైతుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చిరని, నేడు ఆ హామీలను విస్మరించారన్నారు. ఈ విషయాలపై కేంద్ర మంత్రులు, రాష్ట్రానికి చెందిన



కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులను కలిసి విన్నవించామన్నారు. కానీ పరిష్కారం లభించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసిత రైతులు అవిశెట్టి పాండు యాదవ్, జాల వెంకటేష్ యాదవ్, అనిల్‌కుమార్‌రెడ్డి, నాగవెల్లి దశరథ, విజయ భాస్కర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, బొజ్జ రమేష్, శ్రీకాంత్, రాజశేఖర్ తదితరులున్నారు.

# పంతంగి టోల్‌గేట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

*చౌటుప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త*

హైద్రాబాద్-విజయవాడ ప్రధాన రహదారి నిత్యం వేలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. నిత్యం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుంటారు. అయినా పోలీసుల కళ్లు కప్పి అక్రమంగా పశువుల రవాణా సాగిస్తున్న ముఠా ఏ రోజుకు ఆ రోజు సరికొత్త ఎత్తుగడలతో తమ వ్యాపారాన్ని సాగిస్తున్న తీరును పరిగట్టిన పోలీసులు అనుమానాస్పదంగా వెళ్తున్న వాహనాలపై ఫోకస్ పెట్టారు. తాజాగా అట్ట పెట్టెలతో వెళ్తున్న ఓ లారీపై పోలీసులకు అనుమానం వచ్చింది. వెంటనే ఆ లారీని నిలుపుదల చేసి చెక్ చేయగా గుట్టు రట్టైంది. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద ఆదివారం తెల్లవారు జామున వాహణాల తనిఖీల్లో భాగంగా అక్రమంగా పశువులను తరలిస్తున్న ఒక వాహనాన్ని పోలీసులు, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పట్టుకున్నారు. వాహనం లోపల పశువులను ఉంచి వాటిపైన అట్ట పెట్టెలు పెట్టుకుని పశువులను అక్రమంగా తరలిస్తున్న విషయాన్ని పసిగట్టిన బజరంగ్‌దళ్ కార్యకర్తలు పోలీసులకు పక్కా సమాచారం అందించారు.



రాజమండ్రి సంత నుంచి కొనుగోలు చేసి బహదూర్‌పురకు టిజి07యు9355 వాహనంలో 33 పశువులను తరలిస్తున్నారని గుర్తించారు. అందులో 12 ఆవులు, 21 ఎద్దులు ఉన్నాయి. డ్రైవర్ అపప్పల కుమారస్వామిపై కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు. అదే విధంగా చౌటుప్పల్ మార్కెట్ యార్డు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పెట్రోల్ మొబైల్-1 పోలీసు సిబ్బంది తనిఖీలు చేస్తుండగా కోదాడ సంత నుంచి కొనుగోలు చేసిన 9 పశువులను అశోక్ లీలాండ్ వాహనంలో 5 ఎద్దులు, 4 ఆవులు కలవు. డ్రైవర్ బానోతు సురేందర్‌పై కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

# సురవరంకు ఘన నివాళ్లు

*చౌటుప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త*



చరిత్ర ఉన్నంత కాలం సురవరం సుధాకర్‌రెడ్డి సేవలు పేద ప్రజలు మరువలేరని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైద్రాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సుధాకర్‌రెడ్డి భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉడత రామలింగం, కొండూరు వెంకటేశం, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, రొండి నర్సింహా తదితరులున్నారు.

# ముత్యాలమ్మ ఆలయంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ

*చౌటుప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ బోనాల మహోత్సవం సందర్భంగా వచ్చిన అమ్మవారి ఒడిబియ్యంతో ఆదివారం భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. ఆలంయలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత అన్న ప్రసాద వితరణ గావించారు. వేడుకల్లో ఆలయ అధ్యక్షులు సందగళ్ల సతీష్‌కుమార్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్‌కుమార్, చింతల తిరుమల్‌రెడ్డి, తోర్పునూరి రవి, బత్తుల శ్రీశైలం, మల్లేశం, అన్నమోని గోవిందరాజు, శ్రీనివాస్‌గౌడ్, సుర్వి నర్సింహా, చింతకింది అంజయ్య, బొంగు జంగయ్యగౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, తాడూరి పరమేష్, టి.సాయిలు, జక్కర్తి శేఖర్, నాగరాజు, ఊడుగు రమేష్‌గౌడ్, పబ్బు శ్రీకాంత్, సందగళ్ల నాగరాజు, బొంగు శ్రీనివాస్, రాజపేట అశోక్, యాదయ్య తదితరులున్నారు.



# కురుమగూడెంలో బీరప్ప స్వామి బోనాల వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం కుర్మగూడెం గ్రామంలో కురుమ సంఘంన ఆద్వర్యంలో శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి, మహాంకాళి దేవతల బోనాల మహోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలతో గ్రామ పురవీధుల గుండా ఒగ్గు కళాకారుల నృత్యాలతో భారీ ఊరేగింపులతో ఆలయానికి చేరుకుని బోనాలను సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వేడుకల్లో కురుమ సంఘం అద్యక్షులు గణం సత్తయ్య, బిసి సంక్షేమ సంధం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహా, కాంగ్రెస్ నాయకులు గణం అంజయ్య, మాజీ సర్పంచు చెరుకుపల్లి నర్సింహా, కొండూరు అశోక్, బీరయ్య, వల్లూరి గాలయ్య, బీరయ్య, సత్తయ్య, గణం నాగరాజు, కోడూరి బీరయ్య, గాలయ్య, కందాల నర్సింహా, నీళ్ల లింగస్వామి, జంగయ్య, బర్ల ఆంజనేయులు తదితరులున్నారు.

# రాచకొండలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌ను అడ్డుకున్న మహోన్నత వ్యక్తి సురవరం

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త*



రాచకొండ గుట్టల్లో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ ఏర్పాటును అడ్డుకున్న మహోన్నత వ్యక్తి సురవరం సుధాకర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి అయిలయ్య యాదవ్ అన్నారు. హైద్రాబాద్‌లోని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సుధాకర్‌రెడ్డి పార్ధీవ దేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఆయన మరణం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు. ఆయన నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా రెండు పర్యాయాలు పనిచేసి రాచకొండలో పర్యటించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మహోన్నత వ్యక్తిని కోల్పోవడం విచారకరమన్నారు. సంతాపం తెలిపిన వారిలో సీనియర్ నాయకులు కుక్కల నర్సింహా తదితరులున్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానం

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 24 ప్రభాతవార్త:*



గుండాల మండల పర్యటనకు వెళ్తున్న ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆగి స్థానిక కాంగ్రెస్ నాయకులతో పలు అభివృద్ధి పనులపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారిని ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, తాజా మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, తాజా మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు తండ శ్రీశైలం, బత్తిని ఉప్పలయ్య, జెట్ట ధనంజయ్య, పరకాల అంజయ్య, మామిడి మోహన్ రెడ్డి, రంగ స్వామి, కొండపల్లి ముత్యాలు, నోముల యాదగిరి, పాశం అనంత రెడ్డి, ఉగ్గె నరేష్, ఎలగందుల శ్రీనివాస్, కానుకుంట్ల యాదగిరి, ముద్దసాని మల్లయ్య, కానుగంటి శ్రీశైలం, వస్తుపుల ఎల్లయ్య, డబ్బేటి రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, ఎన్ఎస్ యుఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్, యూత్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి యాస మురళి, తవిటి రాజు, కొంగరి విద్యాసాగర్, గడ్డం హరీష్, దిగోజు సురేంద్ర చారి, పోలేపాక గణేష్, రాచమల్ల ప్రసాద్, లోడి వినోద్, వేముల నవీన్, పైల్ల మహేష్, దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.



# సర్వీసు రోడ్డును వెంటనే పూర్తి చేయాలి

*చౌటుప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలోని సర్వీసు రోడ్డును త్వరగా పూర్తి చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్ డిమాండ్ చేశారు. సర్వీసు రోడ్డు పూర్తిగా గుంతల మయం అయిన ప్రాంతంలో ఆదివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రోడ్డుపై విస్తరిస్తున్న తరుణంలో సర్వీసు రోడ్డును పూర్తి స్థాయిలో నిర్మించడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. దీంతో పట్టణంలో వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎండి.పాషా, రాగీరు కిష్టయ్య, గంగదేవి సైదులు, బండారు నర్సింహా, బాతరాజు దశరథ, పర్నె ధర్మారెడ్డి, బావాండ్లపల్లి స్వామి, బత్తుల దాసు, గుణమోని ఐలయ్య, చికూరు ఈదయ్య, ముగుదాల రాములు, చింతకింది పాండు తదితరులున్నారు.

## ఉరుమడ్ల గ్రామ మాల, యువజన, ముత్యాలమ్మ ఆలయ కమిటీలు ఎన్నిక

*చిట్యాల రూరల్, ఆగష్టు 24, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో మాల కుల సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం సభ్యుల సమక్షంలో మాల సంఘం, యువజన సంఘం, ముత్యాలమ్మ ఆలయ గ్రామకమిటీల ఎన్నికలు జరిగాయి. మాల సంఘం నూతన అధ్యక్షుడిగా మర్రి రాములు, ఉపాధ్యక్షుడిగా రొయ్య వెంకటేశం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా మర్రి సురేష్, ఉపాధ్యక్షుడిగా మందుగుల పెద్దవెంకన్నలతో పాటు ముత్యాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా మందుగుల రామారావు, ఉపాధ్యక్షుడిగా రొయ్య రాకేష్, కార్యదర్శిగా మర్రి రాము, సలహాదారులుగా బుంగ రమేష్ లతో పాటు పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందించారు. సంఘం పెద్దలు మర్రి వెంకటరమణయాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మర్రి



ముసలయ్య, మర్రి రమేష్, రాంబాబు, భద్రయ్య, యాదయ్య, నరసింహ, కళ్లెపెల్లి యాదయ్య, శంకర్, రామచంద్రం, కిరణ్, జానీ, అజయ్, వెంకన్న, శ్రీకాంత్, నవీన్, బన్నీ, ప్రశాంత్, నాగరాజు, రొయ్య, అంజయ్య, యాదయ్య, నరేందర్, మందుగుల మురళీ కుమార్, శేఖర్, నరసింహ, రేగన్, రవి, చింతకుంట్ల శేఖర్, దాసరి వెంకయ్య, పందు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో డ్రైనేజీ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

*చిట్యాల రూరల్, ఆగష్టు 24, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. గత మూడు నెలలుగా మురుగు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదని వాపోయారు. వెంటనే గ్రామంలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఉద్యమం చేపట్టక తప్పదని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఆరూరి శ్రీను, నెలికంటి నరసింహ, పంది నరేష్,



శాఖ కార్యదర్శులు నాతి వెంకట్రామయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, ఆడెపు రమేష్, ఆరూరి నరసింహ, ఆరూరి శంబయ, దేశబోయిన లింగస్వామి, పోలగోని సత్తయ్య, చిరగోని లింగయ్య, బొంగు లక్ష్మీనరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సురవరం మృతి సిపిఐకి తీరని లోటు

*డిండి, ఆగష్టు 24, ప్రభాతవార్త,*



సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు అని పలువురు సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని తవక్లాపూర్ గ్రామంలో అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తవక్లాపూర్ సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి మాట్లాడుతూ వారి మరణం పార్టీ శ్రేణులని పార్టీ నాయకులని ప్రజా సంఘాలని నాయకులని కలిచివేసిందని, నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ మహమ్మారి నుండి కాపాడాలని వారి పోరాటం దేశ రాజకీయాల్లో చర్చకు దారితీసిందన్నారు. నల్లగొండ జిల్లా అన్నా, ప్రజలన్న వారికి ఎంతో ప్రేమ ఉపాధి హామీ పథకం కోసం వారి పోరాటం గొప్పదని, నిత్యం ప్రజా సమస్యలపై వారి గళం విప్పుతూ పోరాడిన గొప్ప మహనీయుడు సురవరం సుధాకర్ రెడ్డి అని, ఆయన ఆశయ సాధన కోసం నిత్యం పోరాడుతామని వారన్నారు. ఈ కార్యక్రంలో సిపిఐ గ్రామశాఖ సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్,బయ్యా శ్రీను, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎలిమినేటి హుసేన్, తవక్లాపూర్ గ్రామశాఖ మహిళ సమాఖ్య కార్యదర్శి ఎనమల్ల అనిత,నూనె రాములమ్మ,గోరటి జయమ్మ, మద్దెల లింగమ్మ,నూనె మల్లేష్, ఎనమల్ల గోపాల్, గోరటి సైదులు,నూనె నాగరాజు, ఎలిమినేటి నరేష్, గోద మహేష్, సహాయ కార్యదర్శి మహమ్మద్ ఆదిల్, యాతం సైదులు, గ్రామస్తులు వేముల గణేశ్వర్ రావు, ఎనమల్ల దశరథం, వంకేశ్వరం ప్రేమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వారి లక్ష పుష్పార్చన

### లయకారుని సన్నిధిలో అమావాస్య జన జాతర

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగష్టు 23*

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతూ జిల్లాకే తలమానికంగా నిలుస్తున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం మండలంలో చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన అమావాస్య ప్రత్యేక పూజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అమావాస్య రోజు స్వామి వార్ల అభిషేకం, అర్చన, దర్శనం, సన్నిధిలో నిద్ర భక్తులకు మానసిక శారీరిక రుగ్మతలను తొలగించడంతో పాటు కోరిన కోరికలను తీరుస్తుందన్న భక్తుల నమ్మికకు ప్రతీకే అసంఖ్యాత భక్తుల జనజాతర.ప్రతి నెల అమావాస్య రోజు స్వామి సన్నిధిలో నిద్రచేసి తమ మొక్కులను తీర్చుకోడానికి వివిధ ప్రాంతాలనుండి భక్తులు తరలి వస్తున్నారు.అమావాస్య రోజు గట్టు ప్రాంతమంతా జనజాతరను తలపిస్తుంది.శుక్రవారం నుండే భక్తుల రద్దీ మొదలవ్వగా, శని ఆదివారాలు వారాంతపు సెలవులు కలిసి రావడంతో మరింత ఎక్కువ మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోడానికి బారులు



తీరారు.పూజా కార్యక్రమాలలో భాగంగా శనివారం తెల్లవారుఝామున సుప్రభాత సేవ, మూలమూర్తికి నిజాభిషేకము,ఆలయ మహామండప ప్రాంగణంలో సామూహిక అభిషేకములు, పరమేశ్వరుని క్షేత్రంలో ఎంతో విశిష్టతను కలిసిగి శ్రీ హరికి ప్రీతికరమైన సత్యనారాయణ స్వామివ్రతములు నిర్వహించారు.సాయంకాలం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ఆలయ అధికారులు, అర్చకుల ఆధ్వర్యంలో లక్షపుష్పార్చన కార్యక్రమాన్ని అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య భక్తుల పంచాక్షరీ నామస్మరణల మధ్య ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ,అర్చక బృందం, భక్తులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కెసిఆర్ పై అభిమానంతో పొలంలో నాటువేసిన బిఆర్ఎస్ నేతలు

*కట్టంగూర్, ఆగష్టు 24, ప్రభాతవార్త,*



తమ అభిమాన నాయకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుపై అభిమానంతో తన సొంత నారుమడిలో జై కేసీఆర్ అంటూ రైతు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్ నారుమడి పోశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊటూర్కి ఏడుకొండలు సైతం పొలంలో నాట్లు వేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, ఉద్యమ కారులు ఊటుకూరు నాగేష్, బాలు, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి వాలంటీర్ల ఎంపిక

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగష్టు 24*



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా శిబిరానికి వాలంటీర్ల ఎంపిక కార్యక్రమాన్ని శనివారం రోజు నిర్వహించారు.భారత ప్రభుత్వ క్రీడలు యువజనుల సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రంలో సెప్టెంబర్ 18 నుండి 24 వరకు తమిళ యూనివర్సిటీ తంజావూర్‌లో నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరం 2025కు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి అర్హులైన వాలంటీర్లను ఆదివారం రోజు ఎంపిక చేశారు.వివిధ అంశాలలో ప్రతిభ చూపిన వారికి భాషా పరిజ్ఞానం, కమ్యూనికేషన్స్ స్కిల్స్,సాంస్కృతిక అంశాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి 10మంది విద్యార్థులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక సేవ చేసేందుకు జాతీయ సేవా పథకం చక్కటి వేదిక అన్నారు.తమిళనాడు జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన విద్యార్థులు బాలికల విభాగంలో రమావత్ మమత ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల దేవరకొండ, తేజస్విని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఉమెన్స్ నల్గొండ, వైష్ణవి సూర్యాపేట్ గురుకుల డిగ్రీ కళాశాల, ధనలక్ష్మి చెర్లపల్లి గురుకుల డిగ్రీ కళాశాల,పి.శ్రీవల్లి సూర్యాపేట శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్,బాలురవి భాగంలో శశి కుమార్ బీసీ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ నాగార్జునసాగర్, కే.అరవింద్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పోచంపల్లి,అనుముల ప్రశాంత్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ సైన్స్ సోషల్ సైన్సెస్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, ఈ.విజయ్ బీసీ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ నల్గొండ, మహేందర్ ఎన్టీఆర్ కాలేజ్ దేవరకొండ.ఎంపికైన విద్యార్థులను యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ , యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఓ లు షేక్ సుల్తానా,లలిత, ప్రియాంక, చైతన్య సుధా, మీనేశ్వరి, స్రవంతి, నాగయ్య, కృష్ణ, వీరాస్వామి, ఆనంద్, వివిధ కళాశాలల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు,ఎన్ ఎస్ ఎస్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలపై సర్కస్ ఫీట్ల ప్రయాణం

.. ప్రమాదాలు జరిగితే ప్రాణాలకు అపాయం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 24 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణం నుంచి వివిధ గ్రామాలకు, పట్టణాలకు వెళ్లి వచ్చే ప్రైవేట్ ఆటోల ప్రయాణం సర్కస్ ఫీట్ల మాదిరిగా చేస్తూ ప్రమాదబారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్న పరిస్థితి ఉన్నా ప్రయాణీకులకు ప్రాణభయం లేకుండా ఉపాధి కోసం ఉరుకుల, పరుగులతో కూలీలు వెళుతూ ఉన్న ఆటో ప్రభాతవార్త కంట ఆదివారం కనిపించింది. హుజూర్‌నగర్ నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే ఆర్టీసి బస్సులు సక్రమంగా లేకపోవడంతో అనేక మంది ప్రైవే ట్ వాహనాలైన ఆటోలలోనే ప్రయాణం చేయడం జరుగుతుంది. అయితే ఈ ప్రైవేట్ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ఆటోలో ప్రయాణీకులను ఎక్కించు కొని వెళుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు అప్పుడప్పుడు జరుగుతున్నా వీరి వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదు. హుజూర్‌నగర్ నుంచి ప్రతిరోజు వందలాది ప్రైవేట్ ఆటోలు పలు గ్రామాలకు వెళ్లి వస్తుంటాయి. ముఖ్యంగా వేపలసింగారం, మేళ్లచెరువు వైపు, అలాగే హుజూర్‌నగర్ నుంచి మగ్దుంనగర్, బక్కమంతులగూడెం, చౌటపల్లి, మఠంపల్లి, పెదవీడు, మట్టపల్లి ప్రాంతాలకు అలాగే లింగగిరి, శ్రీనివాసపురం, అమరవరం, యాత వాకిళ్ల, అంజలీపురం లాంటి ప్రాంతాలకు, సర్వారం, గానుగబండలకు నడుస్తూ ప్రజా రవాణాలో కీలకంగా మారటంతో తప్పనిసరి పరిస్థితులలో ఆర్టీసి బస్సులు సరిగా లేకపోవడంతో ప్రయాణీకులు, వివిధ ఉపాధి నిమిత్తం వచ్చి పోయే వారు ఈ ఆటోలలో ప్రయాణం చేయక తప్పడం లేదు. అలాగే కొ న్ని ఆటోలు



గోపాలపురం నుంచి గరిడేపల్లి, నేరేడుచర్ల వరకు, మరికొన్ని ఆటోలు మాధవరాయినిగూడెం, చిలుకూరు, కోదాడ ప్రాంతాలకు వెళుతున్నా యి. ఈ క్రమంలో అనేకసార్లు మఠంపల్లి రహదారిలో, యాతవాకిళ్ల, మిర్యాలగూడ, కోదాడలకు వెళ్లే రహదారుల్లో రోడ్ల ప్రమాదంతో ఎంతో మందిఆటో లో ప్రయాణిస్తున్న వారు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో జరిగాయి. అయితే ఈ ప్రాంతాలకు వెళ్లే ఆటో డ్రైవర్లకు సరైన డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకపోవడంతో పాటు వాహనాల ధృవపత్రాలు, ఇన్సూరెన్స్ లేకపోవడంవల్ల ఏదైనా ప్రమాదం జరిగితే బాధితులకు సరైన ఆర్థిక సహాయం అందని పరి స్థితి ఉందని కొంతమంది ప్రయాణీకులు వాపోతున్నారు. ఈ విషయంలో రవాణాశాఖ అధికారులు దృష్టి పెట్టి ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చే యకుండా చూడటంతోపాటు అన్ని రకాల ధృవపత్రాలతో వాహనాలు నడిపేలా చూసి ప్రజల ప్రాణాలు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకున్న మెజిస్ట్రేట్

మేళ్లచెరువు ఆగస్ట్ 24 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును ఆదివారం జువైనల్ జస్టిస్ బోర్డు ప్రిన్సిపాల్, నల్లగొండ మెజిస్ట్రేట్ కె.శిరీష దర్శించుకున్నారు. అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం మెజిస్ట్రేట్‌ను ఆశీర్వదించారు. తీర్ధప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు పాల్గొన్నారు.

# మోత్కూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని వినతి

గుండాల ,అగష్టు 24 :

మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఆదివారం గుండాల మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య లకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడ రెవిన్యూ డివిజన్ లేకపోవడం వల్ల జిల్లా కేంద్రమైన భువనగిరికి వెళ్లాలంటే పేద మధ్యతరగతి ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రస్తుతం (యాదాద్రి భువనగిరి జిల్లా ) లో అంతంత్య వెనుకబడిన మండలంలో ఉందన్నారు. నాడు రామన్నపేట ,నేడు తుంగతుర్తి నియోజకవర్గాలలో పెద్ద మండలమైన మోత్కూరు పేరు గొప్ప ఊరు దిబ్బగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.. గుండాల మండలం కొమ్మాయిపల్లి ,అడ్డగూడూరు మండలం లోని లక్షీ ్మదేవి కాల్వ గ్రామాల ప్రజలు రెవెన్యూ డివిజన్ లో ఏదైనా పని నిమిత్తం వెళ్లాలంటే సుమారు 70 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన చేశారు. 5 మండలాలకు ఒక రెవిన్యూ



డివిజన్ ఏర్పాటు చేసుకోవచ్చని గత ప్రభుత్వం నిర్ణయం తీసుకొని కొన్ని ప్రాంతాలలో రెవిన్యూ డివిజన్ లను చేసిందని... ఆదిశగా గుండాల, ఆత్మకూరు (ఎం) ,అడ్డ గూడూరు ,మోటకొండూరు, మండలాలకు అనుసంధానంగా ఉన్న మోత్కూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయ వల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ రెవెన్యూ డివిజన్ పై ఎంపీ ,ఎమ్మెల్యేలకు ఇచ్చిన వినతి పై వారు సానుకూలంగా స్పందించి రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, శివార్ల శ్రీనివాస్ యాదవ్ , ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడి వ్యాపారులకు వ్యతిరేకంగా ర్యాలీ

చిట్యాల, ఆగస్టు 22, ప్రభాతవార్త

మార్వాడి వ్యాపారులకు వ్యతిరేకంగా స్థానిక వృత్తి వ్యాపారుల సంఘం నాయకులు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. మార్వాడి గో బ్యాక్ అంటూ ఓయూ జెసి ఇచ్చిన పిలుపుమేరకు వ్యాపార సంస్థలను మూసివేసి ర్యాలీ నిర్వహించారు. నాసిరకం వస్తువులను అమ్ముతూ, తక్కువ రేట్ లు అంటూ ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్న వర్తకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.




# అగ్ని ప్రమాదంపై పలు అనుమనాలు

తప్పిన ప్రాణనష్టం.. భారీగా ఆస్థినష్టం

రియాక్టర్ లీక్‌తోనే అగ్ని ప్రమాదం అంటున్న అగ్నిమాపక అధికారులు

విద్యుత్ ప్రమాదం అంటున్న పరిశ్రమ అధికారులు

చౌటుప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామ పరిధిలోని ఎస్ఆర్ .ల్యాబోరెటరీస్ రసాయన పరిశ్రమలో శనివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పరిశ్రమల్లో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారుతున్న తరుణంలో పరిశ్రమల యాజమాన్యాలు కార్మికులు, ఉద్యోగుల భద్రత కోసం ఎలాంటి ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారు. కేసారంలోని ఎస్ఆర్.ల్యాబోరేటరీస్ రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదం పలు అనుమానాలకు తావిస్తుంది. యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే భారీ ప్రమాదం జరిగిందని, ఇందుకు ప్రమాదం జరిగిన సమయంలో విధుల్లో ఉన్న కార్మికులు, ఉద్యోగులు, గ్రామస్తులు తెలిపిన సమాదానాలు రుజువు చేస్తున్నాయి. మొదట విద్యుత్ ప్రమాదంతోనే అగిన ప్రమాదం చోటు చేసుకుందని పుకార్లు వచ్చినా ఆదివారం పిసిబి, ప్యాక్టరీ ఆఫ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.జంగయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి మధుసూదన్‌రావు తదితరులు పరిశ్రమలో పర్యటించారు. రియాక్టర్ లీక్ కావడంతోనే ప్రమాదం జరిగిందని అధికారులు చెబుతున్నారు. ఇందుకు యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమంటున్నారు. గత వారం రోజుల క్రితం ప్రమాదం జరిగిన రియాక్టర్ పాతదాన్ని తొలగించి బిగించారని, ఒక్కసారిగా రియాక్టర్ నుంచి మంటలు వచ్చాయన్నారు. దీన్ని గమనించిన ప్రొడక్షన్ ఇంచార్జీ మధుసూదన్‌చారి ప్లాంటులో ఉన్న ఆరుగురు సిబ్బందిని వెంటనే బయటికి పంపించి ఆయన కూడా బయటికి వెళ్లి సమాచారం పరిశ్రమ యాజమాన్యంకు తెలిపాడు. దీంతో ప్రాణనష్టం జరుగకుండా అరికట్టారు. ఈ విషయం తెలుసుకున్న చౌటుప్పల్, రామన్నపేట అగ్నిమాపక సిబ్బంది రెండు యంత్రాలతో చెలరేగిన మంటలను అదుపులోకి తీసుకువచ్చాన్నారు. దీంతో రియాక్టర్ పేలకుండా నిలువరింపజేశారు. రియాక్టర్ పేలితే భారీ తీవ్రత ఉండేదని పిసిబి అధికారులు చెబుతున్నారు. మంటల తీవ్రతకు రియాక్టర్ పూర్తిగా ఖాళిపోయి కింద పడిపోయింది. ఈ ప్రమాదంతో పరిశ్రమలో భారీ ఆస్థినష్టం జరగడంతో పాటు సమీపంలో ఉన్న వరి, జొన్న పంటలు పూర్తిగా మంటల తీవ్రకు దెబ్బతిన్నాయి. పంటలు నష్టపోయిన రైతులు తమకు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. పరిశ్రమ ముందు నుంచి రామన్నపేటకు వెళ్లే రోడ్లపై రసాయనాలు పడిపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది.

